


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 458 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 8 ఆగస్టు 2025 | వెల : 4/-


# ఉపాధి హామీ అమల్లోకి
# కొత్త రూల్







- ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలులోకి వస్తుంది
- ఈ కొత్త పద్ధతిలో కూలీలను ఫీల్ట్ అసిస్టెంట్లు రెండు సార్లు ఫోటోలను తీసి వాటిని సరిపోల్చి మాత్రమే వేతనాలు మంజూరు చేస్తారు.
- నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ లో నకిలీ ఫోటోలు అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో.. త్వరలో ఈకేవైసీ విధానాన్ని అమలు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది.
- ఈ కొత్త విధానంలో కూలీలు పనికి వచ్చినప్పుడు, నాలుగు గంటల తర్వాత రెండుసార్లు క్షేత్ర సహాయకులు ఫోటోలు తీయాలి
- ఈ రెండు ఫోటోల్లోని వ్యక్తులు ఒకేలా ఉంటేనే వేతనాలు మంజూరు

హైదరాబాద్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఈకేవైసీ విధానాన్ని ప్రవేశపెడుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలులోకి వస్తుంది. ఈ కొత్త పద్ధతిలో కూలీలను ఫీల్ట్ అసిస్టెంట్లు రెండు సార్లు ఫోటోలను తీసి వాటిని సరిపోల్చి మాత్రమే వేతనాలు మంజూరు చేస్తారు. నకిలీ హాజరు, తప్పుడు ఫోటోల అప్‌లోడ్ వంటి మోసాలను నివారించి వేతనాల చెల్లింపుల్లో పారదర్శకత తీసుకురావడమే - మిగతా3లో

## భారత్ ఎప్పుడూ రాజీపడబోదు



- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ
- వెనక్కు తగ్గేదే లే.. ట్రంప్‌కు మోదీ స్ట్రాంగ్ కౌంటర్..
- రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని
- 'మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు
- మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం
- అదే మా ప్రధాన లక్ష్యం
- రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు.



## కుల వృత్తులను కాపాడేందుకు కేంద్రం ప్రయత్నిస్తుంది

- కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది
- కేంద్ర పథకాలను అర్హులైన కుల వృత్తులు చేస్తున్న ప్రజలకు చేరేలా బీజేపీ శ్రేణులు కృషి చేయాలన్నారు.
- కుల వృత్తులన్నీ వెనుకబడిన కులాలకు చెందినవే
- రామగుండంలో బిజేపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు పర్యటన..
- వేద పండితుల మధ్య పూర్ణకుంభ స్వాగతం

# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది

- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారు
- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరం
- తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉంది
- రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారు
- బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోంది
- రిజర్వేషన్లపై కిషన్ రెడ్డి చట్టం చదవాలి..
- మా ఆఖరి పోరాటం పూర్తి చేశాం..
- ఇక నిర్ణయం కేంద్రానిదే: సీఎం రేవంత్ రెడ్డి



ఢిల్లీ

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. నిన్న జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. అయితే నిన్న మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి గురువారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై - మిగతా3లో

## మా వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయ్



- ఓట్ చోరీపై రాహుల్ గాంధీ
- ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్లు చూపించారు
- కొన్ని ఓటర్ ఐడీ కార్డ్‌లలో ఇంటి నెంబర్ జీరో ఉంది
- నాలుగు పోలింగ్ బూత్‌లలో ఒకరి పేరు ఎలా వస్తుంది
- ఎన్నికల ఎలక్షన్ డేటాను ఈసీ మాకు ఎందుకు ఇవ్వడం లేదు
- మహారాష్ట్ర , హర్యానా ఎన్నికల్లో అక్రమాలు
- ఎగ్జిట్‌పోల్స్‌కు , ఎన్నికల ఫలితాలకు చాలా తేడా ఉంది
- బీజేపీ కోసం ఈసీ ఓట్లను దొంగిలించింది
- మహారాష్ట్ర ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడింది

# అందరి లెక్కలు సరి చేస్తాం..

- ఐఏఎస్, ఐపీఎస్‌లకు కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్
- రాహుల్ ప్రధాని అయితేనే బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పలేదు కదా..? రేవంత్‌పై మండిపడ్డ కేటీఆర్
- ఎక్కువ సమయం లేదు. మరో రెండున్నరేండ్లలో మళ్లీ మేమే వస్తాం
- ఎవరైతే ఎగిరెగిరి పడుతున్నారో..
- రేవంత్ రెడ్డి కంటే ఎక్స్‌ట్రాలు చేసే వారందరి పేర్లు బరాబర్ రాసి పెట్టుకుంటాం.
- కేసీఆర్ అంటే ఎందుకింత భయం రేవంత్.. సూటిగా ప్రశ్నించిన కేటీఆర్
- తెలంగాణ ఉన్నంత కాలం.. ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది



హైదరాబాద్

రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో రెండేండ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం.. అందరి లెక్కలు సరి చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. పరిగి నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉండే కలెక్టర్లు, పోలీసు అధికారులకు ఒక్కటే చెబుతున్నా. పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. ఖైరతాబాద్‌లో మొన్న రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ కలిసి చిలుక పలుకులు మాట్లాడుతున్నారు. కాంగ్రెసోళ్లు మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు. ఎక్కువ సమయం లేదు. మరో రెండున్నరేండ్లలో మళ్లీ మేమే వస్తాం. ఎవరైతే ఎగిరెగిరి పడుతున్నారో.. రేవంత్ రెడ్డి కంటే ఎక్స్‌ట్రాలు చేసే వారందరి పేర్లు - మిగతా3లో




## ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఈసీ నోటిఫికేషన్ జారీ

- రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్
- నామినేషన్ల ఉపసంహరణకు ఆగస్టు 25 చివరి తేదీ
- జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఎన్నిక తప్పనిసరి
- ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు

# భారత్ ఎప్పుడూ రాజీపడబోదు

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్న సంగతి తెలిసిందే. తన మాట వినటం లేదన్న కోపంతో ఇండియాపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించారు. రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ భారత్ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ టారిఫ్‌ల విషయంలో ఓ క్లారిటీ ఇచ్చారు. ట్రంప్ మతిపోయేలా సమాధానం ఇచ్చారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్‌నేషనల్ కాన్ఫిరెన్స్‌లో మోదీ మాట్లాడుతూ.. 'మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు. మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం. అదే మా ప్రధాన లక్ష్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు. మాకు తెలుసు. దీని కారణంగా చాలా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని. దానికి కూడా మేము సిద్దమే. భారత్ కూడా సిద్దమే'అని స్పష్టం చేశారు.



మన రైతుల ప్రయోజనాలే మా ప్రథమ ప్రాధాన్యత అని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారతదేశం తన రైతులు, పశువుల పెంపకందారులు, మత్స్యకారుల ప్రయోజనాలపై ఎప్పుడూ రాజీపడదని ప్రధాని స్పష్టం చేశారు. ఢిల్లీలోని ఐసిఎఆర్ పుసాలో జరిగిన ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సమావేశంలో ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుంకాల సంక్షోభం మధ్య, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. రైతులు, మత్స్యకారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కీలక ప్రకటన చేశారు. మన రైతుల ప్రయోజనాలే మా ప్రధాన ప్రాధాన్యత అని ప్రధాని అన్నారు. భారతదేశం తన రైతులు, పశువుల పెంపకందారులు, మత్స్య కార సోదర సోదరీమణుల ప్రయోజనాల కోసం భారత్ ఎప్పుడూ రాజీపడదని ప్రధాని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని తెలుసు, కానీ దానికి సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. ఢిల్లీలోని ఐసిఎఆర్ పుసాలో జరిగిన ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సమావేశంలో ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ రైతులు, మత్స్యకారులు, పాడిరైతుల కోసం.. భారత్ ప్రభుత్వం నిలబడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంపై ఖర్చు తగ్గించడం, కొత్త ఆదాయ వనరులను సృష్టించడం అనే లక్ష్యాల కోసం మేము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రైతుల బలాన్ని దేశ పురోగతికి ఆధారంగా పని చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజనకు కూడా ఆమోదం లభించిందని మోదీ తెలిపారు. దీని కింద వ్యవసాయం వెనుకబడిన 100 జిల్లాలను ఎంపిక చేశామని చెప్పారు. ఇక్కడ సౌకర్యాలు కల్పించడం ద్వారా, రైతులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా, వ్యవసాయంలో కొత్త విశ్వాసం ఏర్పడుతోంది. 10 వేల ఎఫ్‌పిఓల ఏర్పాటు చిన్న రైతుల వ్యవస్థీకృత శక్తిని పెంచిందని ఆయన అన్నారు. సహకార, స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సహాయం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్సాహాన్నిచ్చిందని ఆయన అన్నారు. దీంతో పాటు, ఇ-నామ్ కారణంగా, రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోవడం సులభతరం అయిందని ప్రధాని అన్నారు.

# మా వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయ్..

**న్యూఢిల్లీ:** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలకు దిగారు. మహరాష్ట్ర,కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడిందని, బీజేపీ కోసం ఈసీ ఓట్లను చోరీ చేస్తోందంటూ ఆరోపించారు. ఈ మేరకు బెంగళూరు సెంట్రల్ మహదేవ్‌పూర్ అసెంబ్లీ స్థానంలో సుమారు లక్షకు పైగా నకిలీ ఓట్లు ఉన్నాయని ఆరోపణలు చేశారు. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రకటించారు. ఓట్ చోరీ పేరిట గురువారం ఢిల్లీ ఇందిరా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపిస్తూ సుదీర్ఘంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ ప్రజెంటేషన్‌లో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు.



ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్లు చూపించారు

కొన్ని ఓటర్ ఐడీ కార్డ్‌లలో ఇంటి నెంబర్ జీరో ఉంది

నాలుగు పోలింగ్ బూత్‌లలో ఒకరి పేరు ఎలా వస్తుంది

ఎన్నికల ఎలక్షన్ డేటాను ఈసీ మాకు ఎందుకు ఇవ్వడం లేదు

మహరాష్ట్ర ఎన్నికల పరిణామాలతో బీజేపీతో ఈసీ కుమ్మక్కైందని మాకు అర్థమైంది

కర్ణాటక లోక్ సభ ఎన్నికల్లో 16 సీట్లు గెలుస్తామని అంచనా వేశాం. మా అంచనాలు తప్పాయి. కాంగ్రెస్ 9 సీట్లలో గెలిచింది.

అసలేం జరిగిందో తెలుసుకునేందుకు స్పెషల్ టీం ఏర్పాటు చేశాం

సింగిల్ బెడ్రూం ఇంట్లో 48 ఓట్లు ఎలా వచ్చాయి

ఇంటి నెంబర్ '0' తో వంద ఓట్లున్నాయి

బెంగళూరు సెంట్రల్ సహా ఏడు ఎంపీ స్థానాల్ని అనూహ్యంగా ఓడిపోయాం

మహదేవ్‌పూర్‌లో లక్ష ఓట్ల చోరీ జరిగింది

ఎన్నికల్లో చోరీ జరిగిందని మహారాష్ట్ర ఎన్నికలతో మాకు క్లారిటీ వచ్చింది

బెంగళూరు సెంట్రల్ మహదేవ్‌పూర్ అసెంబ్లీ స్థానంపై పరిశోధన చేశాం

మహదేవ్‌పూర్‌లో లక్ష ఓట్ల చోరీ జరిగింది

మహదేవ్ పూర్‌లో ఒకే అడ్రస్‌తో 10వేలకు పైగా ఓటరు కార్డులున్నాయి.

ఓటరు కార్డు మీద పదివేల ఓట్లు పడ్డాయి

మహదేవ్‌పూర్‌లో బీజేపీ 1,14,046 మెజారిటీ వచ్చింది

మహదేవ్‌పూర్‌లో 40వేలకు పైగా ఓటర్లకు ఫేక్ ఐడీ కార్డులున్నాయి

**అలాంటి ఓట్లు వేలల్లోనే..**

బీహార్ ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలి

కర్ణాటకలోనూ అక్రమాలు జరిగాయి

ఒకే పేరు, ఒకే ఫోటో, ఒకే అడ్రస్ ఉన్న వ్యక్తికి వేర్వేరు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉంది

ఇలాంటి ఓట్లు వేలల్లో ఉన్నాయి

ఇంటి నెంబర్ 0తోనూ వందల ఓట్లు ఉన్నాయి

సింగిల్ బెడ్రూల్ ఇంటికి 48 ఓట్లు ఉన్నాయి

ఈసీకి వ్యతిరేకంగా మా దగ్గర ఆటంబాంబ్ లాంటి ఆధారాలున్నాయి

**మహారాష్ట్ర ఫలితాలపైనా అనుమానాలు**

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై అనుమానాలు ఉన్నాయి

మహరాష్ట్ర ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడింది

జనాభా కంటే ఓట్లు ఎక్కువగా ఉన్నాయి

పోలింగ్‌నాడు సాయంత్రం 5 గంటల తర్వాత మహారాష్ట్రలో భారీగా ఓటింగ్ జరిగింది

పోలింగ్ కేంద్రాల్లో జనం లేరు.. అయినా ఎలా సాధ్యమైంది?

మహారాష్ట్ర ఓటర్ జాబితాలో ఫేక్ ఓటర్లను చేర్చారా?

కాంగ్రెస్ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానాలు ఇవ్వడం లేదు

ఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ వద్ద ఆటం బాంబ్ లాంటి ఆధారాలు ఉన్నాయి

పోలింగ్ కేంద్రాల్లో జనం లేరు.. కానీ ఓటింగ్ శాతం భారీగా పెరిగింది

**అంచనాలకు అందని ఫలితాలు.. ఎలా?**

బీహార్‌లో లక్షల మంది ఓటర్లను తొలగించారు.

ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయి

ఇటీవల జరిగిన రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశాం హర్యానా, మధ్యప్రదేశ్‌లో అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైనా అనుమానాలు ఉన్నాయి ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే ఇమ్యూనిటీ వస్తోంది ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కూడా తప్పుతున్నాయి

అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయి

కాంగ్రెస్ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానాలు ఇవ్వడం లేదు

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. అయితే, ఈ ప్రక్రియను ముందు నుంచీ వ్యతిరేకిస్తోన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని మేం ఎప్పటినుంచో అనుమానిస్తున్నాం. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతో పాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే.. ఈసీ గురించి బయటపడింది. ఆరు నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు ఇది దేశ ద్రోహం కంటే తక్కువేం కాదు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ మేం వదిలిపెట్టేది లేదు. అధికారులు రిటైర్ అయినా.. ఎక్కడ దాక్కొన్నా మేం కనిపెడతాం అని హెచ్చరించారాయన. అయితే ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండిస్తోంది.

## మాకు మా దేశాల ప్రయోజనాలు ముఖ్యం

# అమెరికాకు తేల్చి చెప్పిన భారత్

**న్యూఢిల్లీ :** భారత్ -అమెరికా సంబంధాలు మరింత దిగజారే సూచనలు కనిపిస్తున్నాయి. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో భారత్ రగిలిపోతోంది. బయటకు అంత ఘాటుగా స్పందించకపోయినప్పటికీ లోలోపల చాలానే కోపం చాలానే ఉందని అర్థమవుతోంది. భారత్‌పై టారిఫ్‌ను మొదట పాతిక శాతంతో మొదలు పెట్టిన ట్రంప్ దాన్ని ఇప్పుడు 50 శాతానికి తీసుకెళ్లారు. దీనిపై సోషల్ మీడియా వేదికలపై మాత్రమే స్పందిస్తున్న భారత్ ప్రభుత్వం నేరుగా ఎక్కడా బహిరంగ వేదికలపై స్పందించడం లేదు. అయితే ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి ఈ అంశంపై పరోక్షంగా స్పందించారు. ట్రంప్ పేరును ప్రస్తావించకుండా రియాక్ట్ అయ్యారు. రైతులే తమకు మొదటి ప్రధాన్యత అని ప్రధాన మంత్రి మోదీ గురువారం అన్నారు. రైతుల సమస్యలపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.వాస్తవానికి, భారతదేశ హరిత విప్లవం పితామహుడు ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ 100వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. న్యూఢిల్లీలో ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ



సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, "మా రైతులకు సంబంధించిన ప్రయోజనాలకు మేము అత్యధిక ప్రాధాన్యతనిస్తాము. భారతదేశం తన రైతులు, పశు పోషకులు, మత్స్యకారుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీపడదు." అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. దీని కోసం నేను మూల్యం చెల్లించాల్సి వస్తుందని నాకు తెలుసు. రైతులు, పశుపోషకుల సంక్షేమం కోసం మేము అన్ని ప్రయ త్నాలు చేస్తాము. వారి ప్రయోజనాల విషయంలో రాజీపడ బోము. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంపై ఖర్చు తగ్గించడం, ఆదాయానికి కొత్త మార్గాలు అన్వేషించడం వంటి లక్ష్యాలపై మేము నిరంతరం పని చేస్తున్నాం. మా ప్రభుత్వం రైతుల శక్తిని దేశ పురోగతికి ప్రధాన వనరుగా భావించింది."భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చాలా కాలంగా చర్చలు జరుగుతున్నా యి, కానీ ఇది ఇంకా ఖరారు కాలేదు. అమెరికా వ్యవసా యం, పాడి పరిశ్రమపై ఒప్పందం చేసుకోవాలని కోరుకుం టోంది. ఒత్తిడి కూడా చేస్తోంది, కాని భారత్ దీనికి సిద్ధంగా లేదు. ఇప్పుడు అమెరికా రష్యా పేరుతో సుంకాన్ని పెంచింది. రష్యా నుంచి భారత్ చమురు కొనడం ట్రంప్‌కు నచ్చలేదు. ట్రంప్ దీనిపై అభ్యంతరం కూడా వ్యక్తం చేశారు. ట్రంప్ మొదట సుంకాన్ని పెంచుతామని బెదిరించారు.ఇప్పుడు బుధవారం (ఆగస్టు 6)న ఈ మేరకు సంతకం చేశారు.

## సువేందు అధికారి కాన్వాయ్‌పై దాడి.. జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం



**ఢిల్లీ:** పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపక్ష నేత, భాజపా కీలక నేత సువేందు అధికారి కాన్వాయ్‌పై ఇటీవల జరిగిన దాడి ఘటనపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూచ్ బెహర్‌లో ఆయన కాన్వాయ్‌పై టీఎంసీ గూండాలు దాడికి పాల్పడ్డారని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ దాడి పోలీసుల సమక్షంలోనే జరగడం ఇంకా ఆందోళనకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ ఘటన మమతా బెనర్జీ ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయనడానికి నిదర్శనమన్నారు. ఇది కేవలం ఒక ప్రజాప్రతినిధిపై జరిగిన దాడి కాదు.. ప్రజాస్వామ్యంపైనే జరిగిన దాడిగా అభివర్ణించారు. తాను సువేందు అధికారికతో మాట్లాడి ఆయన పరిస్థితి గురించి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. బెంగాల్‌లో ఒక ప్రతిపక్ష నేతకే రక్షణ లేకపోతే.. ఇంకా సామాన్య ప్రజల దుస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చన్నారు. ఇలాంటి చట్ట వ్యతిరేక, రాజకీయ హింసాత్మక ఘటనలకు మమతా బెనర్జీ జవాబుదారీగా ఉండాలన్నారు. మరోవైపు, ఇటీవల భాజపా ఎమ్మెల్యేలపై దాడికి నిరసనగా మంగళవారం సువేందు అధికారి జిల్లా ఎస్పీకి మెమోరాండం ఇచ్చేందుకు వెళ్తుండగా అనుమానిత తృణమూల్ కాంగ్రెస్ నేతలు ఆయన కాన్వాయ్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆయన వాహనం ధ్వంసమైంది. ఈ ఘటనలో మంత్రి ఉదయాన్ గుహాతో పాటు మొత్తం 41 మంది వ్యక్తులపై భాజపా ఫిర్యాదు చేసింది. ఇప్పటివరకు పోలీసులు కూచ్ బెహర్‌లో పలుచోట్ల ఏడుగురిని అరెస్టు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు.

## తెలంగాణ విద్య రంగానికి సేవలు అందిస్తాం

**ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అమిటి యూనివర్సిటీ ఛాన్సర్ అతుల్ చౌహాన్**

**స్కిల్ డెవలప్మెంట్లో భాగస్వాములవుతామని వెల్లడి**

**యూనివర్సిటీకి ఆమోదం తెలపడంపై కృతజ్ఞతలు**

**న్యూ ఢిల్లీ :** తెలంగాణ విద్యా రంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ యూనివర్సిటీ ఛాన్సర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని అమిటీ యూనివర్సిటీ ఛాన్సర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్సర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీతో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాములవుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీకి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ యూనివర్సిటీ ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.

## కాల్పుల మోతతో నిద్ర పోలేకపోతున్నాం ఆహారం నిండుకున్నాయి..

**కుల్గాంలోని గ్రామస్తుల ఆవేదన**



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నది. ఈ నేపథ్యంలో ఎన్‌కౌంటర్ ప్రాంతానికి సమీపంలో ఉన్న అఖల్ గ్రామస్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిరంతర కాల్పులు, బాంబుల మోత కారణంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని, రాత్రివేళ తాము నిద్రపోలేకపోతున్నామని, రేషన్ కూడా నిండుకున్నదని, తాగు నీరు లేదని వాపోయారు. కాగా, నంబర్‌దార్, చౌకీదార్ వంటి గ్రామ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. నంబర్‌దార్ తన ఇంట్లోని రేషన్ కూడా ప్రజలకు ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే ప్రస్తుతం ఆయన కూడా ఆహారం కొరత ఎదుర్కొంటున్నాడని చెప్పారు. ఈ నేపథ్యంలో రేషన్ కొరతను పరిష్కరించాలని, గ్రామస్తులకు తాగునీరు, మందులు అందించాలని గ్రామ అధికారి షేక్ మెహబూబ్ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతానికి తమను తరలించాలని అఖల్ గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఈసీ నోటిఫికేషన్ జారీ




**న్యూఢిల్లీ:** సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ ప్రక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ. ఈ పత్రాలను ఆగస్టు 22న పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు ఆగస్టు 25 చివరి తేదీ. జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఎన్నిక తప్పనిసరి అయింది. ధన్‌ఖడ్.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన రాజీనామా లేఖలో క్షీణిస్తున్న ఆరోగ్యం కారణంగా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ధన్‌ఖడ్ పదవీకాలం ఆగస్టు 2027లో ముగియనుంది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం లోక్‌సభ,రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు సభ్యులు ఎన్నుకుంటారు. ఈ కారణంగా ఎన్‌డీఏ తన అభ్యర్థిని సులభంగా ఎన్నుకోగలదు. రెండు సభల ప్రస్తుత బలం 786. అభ్యర్థి గెలవడానికి 394 ఓట్లు అవసరం. ఎన్‌డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీలు ఉన్నారు మొత్తం ఓట్ల బలం 422. ఇది ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన సంఖ్య కంటే అధికం.

# బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు.

**కులగణన వివరణ..**

కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని %దీ=కా% చట్టం చేసిందని, %దీ=కా% చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు.

రిజర్వేషన్ సాధన కోసం పూర్తి స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నామని రేవంత్ ఉద్ఘాటించారు. "బీసీ రిజర్వేషన్‌లు 42 శాతం ఇవ్వాలన్నది మా కమిట్‌మెంట్. మా కమిట్మెంట్‌కు విపక్షాల సర్టిఫికెట్ అవసరం లేదు. జంతర్ మంతర్ వేదికగా



మావాయిస్ బలంగా వినిపించాం. మా ఆఖరి పోరాటాన్ని పూర్తి చేశాం. నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్రంలోని బీజేపీనే. బీసీలపై అంత ప్రేమ ఉంటే కేంద్రం వెంటనే బిల్లు ఆమోదించాలి. అబద్ధాలతో ప్రజల్ని మభ్య పెట్టడం బీఆర్ఎస్ నైజం. లోకల్‌బాడీ ఎన్నికలు సెప్టెంబర్ 30లోపు నిర్వహించాలని హైకోర్టు చెప్పింది. ఆలోపు బీసీ రిజర్వేషన్లకు కేంద్రం ఆమోదం తెలపకపోతే ఎలా ముందుకు వెళ్లాలన్నదానిపై ఆలోచన చేస్తాం. ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం ఉంటుంది" అని రేవంత్ స్పష్టం చేశారు.

**మద్దతుకు ధన్యవాదాలు ..**

నిన్నటి ధర్నాకు 100 మందికిపైగా ఎంపీలు మద్దతు ప్రకటించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే.. ధర్నాకు మద్దతు తెలిపిన డీఎంకే, ఎన్సీపీ ఎస్పీ ఇతర పార్టీల నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ జంతర్ మంతర్ నిరసన కార్యక్రమంలో కులాలకు అతీతంగా పాల్గొన్నారని తెలిపారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేస్తున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు.

**కిషన్ రెడ్డికి కౌంటర్..**

ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

బీసీ రిజర్వేషన్లపై ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తమ కమిట్‌మెంట్‌కు బీజేపీ సర్టిఫికెట్ అవసరం లేదని తేల్చిచెప్పారు. ప్రజలను అబద్ధాలతో మభ్యపెట్టడం బీఆర్ఎస్ నైజమని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు తమ దగ్గర మూడు మార్గాలు ఉన్నాయని వెల్లడించారు. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపే వరకు తాము వేచి చూస్తామని పేర్కొన్నారు. జీవో ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలకు తాము వెళ్లమని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ఇతర పార్టీలపైనా తాము ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ హైకోర్టు చెప్పినట్లే సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

మరోవైపు.. గురువారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. పార్లమెంటులోని మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఖర్గేతో రేవంత్‌రెడ్డి చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండాసురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తదితరులు హాజరయ్యారు.

## కుల వృత్తులను కాపాడేందుకు కేంద్రం ప్రయత్నిస్తుంది



**గోదావరిఖని:** జిల్లాల పర్యటనలో భాగంగా స్థానిక శ్రీమయు గ్రాండ్ హోటల్లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు గారు ముఖ్య అతిథులుగా హాజరైనారు.. రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి మొట్టమొదటి సారిగా రామగుండం ప్రాంతానికి విచ్చేసిన అధ్యక్షుల వారికి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పూర్ణకుంభ స్వాగతం పలికారు...సింగరేణి కార్మికుల గుర్తుగా కందుల సంధ్యారాణి బీఎంఎస్ నాయకుల ఆధ్వర్యంలో తట్టాచెమ్మస్ ను బహూకరించారు...ఈ సందర్భంగా కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ...రామగుండం పారిశ్రామిక ప్రాంతం లోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సమ స్యలు తెలుసుకునేందుకు మరోసారి రామగుండం లో పర్యటిస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. కుల వృత్తులను కాపాడేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని, కుల వృత్తుల వారిగా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర పథకాలను అర్హులైన కుల వృత్తులు చేస్తున్న ప్రజలకు చేరేలా బీజేపీ శ్రేణులు కృషి చేయాలన్నారు. కుల వృత్తులన్నీ వెనుకబడిన కులాలకు చెందినవేనని, బీసీలకు మేలు చేసేందుకు మోదీ సర్కారు పని చేస్తోందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభు త్వం హయాంలో గొర్రెల పంపిణీ పేరుతో రూ.కోట్లు దుర్వినియోగం అయిందని ఆరోపిం చారు.ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ సింగరేణిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.. సింగరేణి కార్మికుల సమస్య లతోపాటు సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కోల్బెల్టు ప్రాంతంలో ప్రత్యేకంగా పర్యటిస్తానన్నారు. అన్ని వర్గాలకు అండగా ఉండే కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా పనిచేస్తుందని వెల్లడించారు. ప్రజల సమ స్యలను గుర్తించి పనిచేస్తున్న మోదీ ప్రభుత్వంలోనే ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయ న్నారు... ఈ సందర్భంగా పలు కుల సంఘాలు, పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు..ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, మాజీ ఎంపీ బొర్లకుంట వెంకటేష్, గోమాస శ్రీనివాస్,మాజీ జిల్లా అధ్యక్షులు చందు పట్ల సునీల్ రెడ్డి, బల్మూరి వనిత,మేరుగు హన్మంతుగౌడ్,నల్ల మనోహర్ రెడ్డి,చల్లా నారాయణ రెడ్డి,బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, క్యాతం వెంకట రమణ,గాండ్ల ధర్మపురి,తోట కుమారస్వామి,పిడుగు కృష్ణ మరియు మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య,బోడకుంట సుభాష్,మేర్గు నరేష్,ఐత పవన్,ఆకుల శశి, ఊరగొండ అపర్ణ మరియు నాయకులు కోడూరి రమేష్,ముసుకుల భాస్కర్ రెడ్డి,మూకురి రాజు,జక్కుల నరహరి,అందె రాజకుమార్ చారి,జక్కుల పద్మ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు...

## ఉపాధి హామీ అమల్లోకి కొత్త రూల్

-మొదటిపేజీ తరువాయి



దీని ముఖ్య ఉద్దేశం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ లో నకిలీ ఫోటోలు అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో.. త్వరలో ఈకేవైసీ విధానాన్ని అమలు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఈ కొత్త విధానంలో కూలీలు పనికి వచ్చినప్పుడు, నాలుగు గంటల తర్వాత రెండుసార్లు క్షేత్ర సహాయకులు ఫోటోలు తీయాలి. ఈ రెండు ఫోటోల్లోని వ్యక్తులు ఒకేలా ఉంటేనే వేతనాలు మంజూరు చేస్తారు. లేకపోతే వేతనాలు నిలిపివేయబడతాయి. ఉపాధి కూలీలు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ విధానం ఆగస్టు 15 నుంచి అమలులోకి రానుంది. దీనిపై సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను తీసుకుంటే.. 4 లక్షలకు పైగా ఉపాధి కూలీలు ఉన్నారు. చాలా గ్రామాల్లో ఒకరికి బదులు మరొకరు పనులకు వెళ్లి వేతనాలు పొందుతున్నారని సామాజిక తనిఖీల్లో వెల్లడైంది. ప్రజాప్రతినిధుల బంధువులు, క్షేత్ర సహాయకుల కుటుంబీకులు కూడా మస్టర్లలో తప్పుడు హాజరు నమోదు చేస్తున్నట్లు గుర్తించారు.ఈ అక్రమాలను అరికట్టడానికి కేంద్రం ఔఓటూ యాప్‌ను తీసుకొచ్చినా.. కొందరు దానిని కూడా దుర్వినియోగం చేస్తున్నారు. సినీ సెలబ్రెటీలు, రాజకీయ నాయకుల ఫోటోలను అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారు. ఈ కొత్త వఱజఅ విధానం ద్వారా ఈ అక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా వేతనాల చెల్లింపుల్లో పూర్తి పారదర్శకత వస్తుందని, నిజమైన కూలీలకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ఇక గతంలో విధుల నుంచి తొలగించబడిన ఫీల్డ్ అసిస్టెంట్లకు (ఈం) తెలంగాణ ప్రభుత్వం శు భవార్త అందించనుంది. వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు, వారిని తొలగించిన సర్క్యులర్‌ను రద్దు చేసి, తిరిగి విధుల్లోకి తీసుకునే అవకాశాలను పరిశీలించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇటీవల అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం తమను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లలో ఆనందాన్ని నింపింది. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# అందరి లెక్కలు సరి చేస్తాం..

-మొదటిపేజీ తరువాయి

బరాబర్ రాసి పెట్టుకుంటాం. ప్రతి ఒక్కరి మాటలు యాది పెట్టుకుంటాం. అన్ని లెక్కలు సెటిల్ చేసే బాధ్యత నాది అని కేటీఆర్ తేల్చిచెప్పారు. కష్టపడి తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణను అద్భుతంగా తయారు చేసుకుంటూ వచ్చాం. తండాలను పంచాయతీలు చేస్తామని కాంగ్రెసోళ్లు చెప్పిన కాలేదు. కానీ కేసీఆర్ హయాంలో తండాలు పంచాయతీలు అయ్యాయి. కొత్త మండలాలు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. ఇవాళ వికారాబాద్‌లో కూడా కలెక్టరేట్ ఏర్పాటు చేసుకున్నాం. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మన కలెక్టరేట్‌లను ప్రశంసించారు. ఇతర రాష్ట్రాల్లోని సెక్రటేరియట్‌లు కూడా తెలంగాణలోని కలెక్టరేట్ల మాదిరి లేవన్నారు. ప్రతి గడప ముందుకు పాలన తీసుకొచ్చారు కేసీఆర్. ప్రతి ఊరిలో రైతు వేదిక, ప్రకృతివనాలు, స్మశానవాటికలు, డంపింగ్ యార్డు ఏర్పాటు చేసుకున్నాం. రైతులకు 24 గంటల ఉచితంగా కరెంట్ ఇచ్చారు. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు అని కేటీఆర్ గుర్తు చేశారు. మనం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించడంలో మనం ఫెయిలయ్యాం. పదేండ్లలో సాధించిన ప్రగతిని చెప్పుకోలేకపోయాం. అవతలోడు వచ్చి ఆశచూపెట్టి గెలిచిండు. గెలిచాక ఏం చేస్తలేదు. కాంగ్రెస్‌ను నమ్మి ఇవాళ బాధపడుతున్నారు. కార్యకర్తల్లాగా మనం చేయాల్సిన పని ఒక్కటే. కేసీఆర్‌కు సీఎం కొత్త పదవి కాదు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో ఈ దుర్మార్గుల ప్రవర్తన వల్ల మళ్లీ 15 ఏండ్లు వెనక్కి పోయే ప్రమాదం ఉంది. అందుకే తెలంగాణను మళ్లీ పట్టాలెక్కించాలంటే కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలి. కార్యకర్తలందరం కలిసి పని చేద్దాం. వికారాబాద్ జిల్లాలో భూముల ధరలు తగ్గాయి. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక మనిషి సంతోషంగా లేదు. తినే అన్నంలో మన్ను పోసుకున్నట్టు ఉందని రైతులు అంటున్నారు. గిట్టుబాటు ధర లేదు. ఎరువులు, విత్తనాలు దొరకడం లేదు. యూరియా కోసం లైన్లలో చెప్పులు పెట్టి ఎదురు చూసే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

**రాహుల్ ప్రధాని అయితేనే బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పలేదు కదా..?**

రాహుల్ గాంధీ ప్రధాని అయిన తర్వాత బీసీ రిజర్వేషన్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో చెప్పలేదు కదా..? అని రేవంత్‌పై కేటీఆర్ మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరిట రేవంత్ రెడ్డి, ఆయన మంత్రి వర్గం, ఎమ్మెల్యేలందరూ నిన్న ఢిల్లీకి పోయారు. ఒక ముఖ్యమంత్రి, దమ్మున్న నాయకుడు ఢిల్లీకి పోతే.. ఏం చెప్పలా.. బీసీ రిజర్వేషన్ల విషయంలో పోతున్న.. నేను రిజర్వేషన్లు తీసుకుని వస్తా అని చెప్పాలి. కేసీఆర్ ఆనాడు ఎట్ల చెప్పిండు.. నేను ఆంధ్రప్రదేశ్ నుంచి ఢిల్లీకి పోతున్న. తిరిగి తెలంగాణలోనే కాలు పెడుతా అని అన్నడు. తెచ్చిండా..? లేదా..? అది దమ్మున్న నాయకుడు చేసే పని. మరి రేవంత్ రెడ్డి ఏమన్నడు. అది చేస్తా ఇది చేస్తా అని పోయిండు. ఇక అక్కడ ఒకరికి మించి ఒకరు ఉపన్యాసాలు ఇచ్చి మైకులను పగులగొట్టిర్రు. ఓ ఎమ్మెల్యే మాట్లాడుతూ మోదీని వంగపెట్టి గుద్దితేనే రిజర్వేషన్లు వస్తాయని అంటడు. ఈ గుద్దుడు తన్నుడు ఏంది.. ఈ పనికి ఢిల్లీకి పోతారా..? ఎవరన్నా..? పోయి ఏం సాధించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మీరే చెప్తిరి. అది కూడా ఎన్నికల్లో కాదు.. విద్యా, ఉద్యోగ, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పటికీ అమలు చేయడం లేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే రిజర్వేషన్లు ఇస్తాని కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పలేదు కదా..? ఆ రోజేమో ఓట్ల కోసం బీసీలను మభ్య పెట్టావు. బీసీ సబ్ ప్లాన్ తెస్తా. చట్టబద్ధత తీసుకువస్తా అని చెప్పినవ్ మరి ఎందుకు చేయలేదు. ఇది నీ చేతుల పనే కదా..? రిజర్వేషన్లు అంటే ఢిల్లీ చేతుల ఉంది. బీసీల బడ్జెట్ ఎక్కడ పోయింది. బీసీలకు కాంట్రాక్టులు వచ్చాయా.. అసెంబ్లీ పెట్టి బీసీ సబ్ ప్లాన్ పాస్ చేయొచ్చు కదా..? ఇవన్నీ నీ చేతుల్నే ఉన్నాయి కదా..? ఇవన్నీ ఇవ్వకుండా ఢిల్లీకి పోయి రిజర్వేషన్లు సాధిస్తా అని పోయిండు. కూట్లే రాయి తీయలేనోడు ఏట్ల రాయి తీస్తా అని పోయిండట. అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడా..? ఇంత విచిత్రమైన మనిషి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

**కేసీఆర్ అంటే ఎందుకింత భయం రేవంత్**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటే నీకు ఎందుకింత భయం నీకు అని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఇంకా గమ్మత్తు ఏంటేంటే రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయి కేసీఆర్‌ను తిడుతుండు. రేవంత్ రెడ్డికి ఏదో సమస్య ఉన్నది. కేసీఆర్ పేరు తీసుకోకుండా ఆయన ఉపన్యాసం ఉండదు. 20 నెలలుగా కేసీఆర్ తన పని తాను చేసుకుంటున్నాడు. ఢిల్లీ అయినా, అసెంబ్లీ అయినా, ఎక్కడ మాట్లాడినా కేసీఆర్ పేరు కలువరిస్తుండు. నిద్రలో కూడా కలువరిస్తుండు అని నా డౌట్. రేవంత్‌కు ఎంత ఫోబియా పట్టుకుందంటే.. కేసీఆర్ అంటే ఎందుకింత భయం నీకు అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. 420 అడ్డమైన హామీలిచ్చి అబద్దాలు చెప్పి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయ్యావు. పని చేయ్.. ఆరు గ్యారెంటీలు అమలు చేయ్. ఎందుకీ డ్రామాలు. బీసీలను మోసం చేస్తున్నావు అంటే నన్ను కూడా తిడుతుండు. ఎవరిది డ్రామా.. రాహుల్ గాంధీతో నీ దోస్తీ ఒక పెద్ద డ్రామా. మోదీతో నీ కుస్తీ ఇంకా పెద్ద డ్రామా. చంద్రబాబు చేస్తున్న జలదోపిడీ విషయంలో నీవు ఫైటింగ్ చేస్తున్నట్టు చేసుడు ఇంకా పెద్ద డ్రామా. నీ మేనిఫెస్టో కూడా ఒక పెద్ద డ్రామా. నీ డిక్లరేషన్లు దాని కంటే పెద్ద డ్రామా. అన్నింటికి మించి నీవు కాంగ్రెస్ పార్టీలో ఉంటా అని నమ్మించడమే పెద్ద డ్రామా. ఈ మనిషిని ఎట్ల నమ్ముతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎప్పటికప్పుడు మాటలు మారుస్తడు. మోదీ స్కూల్‌లో చదివాను.. చంద్రబాబు కాలేజీకి పోయాను.. ఇప్పుడు రాహుల్ గాంధీ వద్ద ఉద్యోగం చేస్తున్నా. అంటే రేపు ఎటన్న పోతా అని చెప్తున్నట్టే కదా.. ఒక సిద్ధాంతం, ఒక నిబద్ధత లేదు ఆయనకు. రేవంత్ డ్రామాలన్నీ ప్రజలందరికీ అర్థమవుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

**తెలంగాణ ఉన్నంత కాలం.. ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది : కేటీఆర్**

తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుం టాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోత దని తలకు మాసినోళ్లు అంటున్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# వేములవాడ ఆలయానికి 693 కోట్లు

**కరీంనగర్ :** తెలంగాణ సర్కార్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది. దక్షిణ కాశీగా పేరుగాంచిన ఈ ఆలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయనున్నారు. ఇందుకోసం దాదాపు 693 కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ మొత్తంతో భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ స్థలం, షాపింగ్ కాంప్లెక్స్ వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ పుణ్యక్షేత్రం రూపురేఖలు ఎలా మారనున్నాయో తెలియాలంటే కొన్నాళ్ల పాటు వేచి చూడక తప్పదు. ఇక ఆలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించడపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత.. అధికారంలోకి వచ్చిన పార్టీలు రాష్ట్ర అభివృద్ధితో పాటుగా.. అనేక ఇతర అంశాలపై కూడా దృష్టి సారిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ.. భారీగా నిధులు కేటాయిస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు.. యాదాద్రి కోసం కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించింది. ఆ వివరాలు.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.693.25 కోట్లు కేటాయించింది. వేముల వాడ ఆలయ అభివృద్ధితో పాటు గుడికి వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంపై తెలంగాణ సర్కార్ దృష్టి సారించింది. యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ్మ స్వామి ఆలయం మాదిరిగా.. వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు రెడీ చేస్తున్నారు.వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.693.25 కోట్లు కేటాయించింది. ఈమొత్తం నుంచి తొలి విడతలో భాగంగా విడుదల చేసిన రూ.108.25 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. రెండో విడతలో రూ.285 కోట్లు.. మూడో విడతలో రూ.100 కోట్లు విడుదల చేయనుంది. అలానే 2027-28 సంవత్సరంలో నాలుగో విడతలో రూ.250 కోట్ల నిధులు మంజూరు చేయనున్నారు.ఈమొత్తం నిధులతో.. సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలు నిలిపి ఉంచేందుకు పార్కింగ్ స్థలాన్ని అభివృద్ధి చేయనున్నారు. అలానే భక్తులకు సౌకర్యాల కల్పించడం కోసం వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మాత్రమే కాక.. పరిసర ప్రాంతాల్లోని ఆలయాలను కూడా పునరుద్ధరించనున్నారు. స్వామి వారి ఆలయ ప్రాంగణ సమీపంలోని దుకాణాలు, ఇతర వ్యాపారాలు నిర్వహించే వారికి ప్రత్యేక షెడ్లు, షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించాలని భావిస్తున్నారు. ఇప్పటికే రేవంత్ సర్కార్ వేములవాడ ఆలయం కోసం వందేళ్లకు సరిపడా మాస్టర్ ప్లాన్‌ని రెడీ చేసిన సంగతి తెలిసిందేరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో వెలసిన శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వరుడు.. సతీసమేతంగా లింగ రూపంలో దర్శనమిస్తాడు. ఈ ఆలయం దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందింది. వేములవాడలోని ఈ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని పశ్చిమ చాళుక్యుల కాలంలో క్రీస్తు శకం 750-973 మధ్య కాలంలో నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఈ ఆలయం కోడె మొక్కులకు ప్రసిద్ధి చెందింది.

## సంపాదకీయం

# ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఆగస్టు విప్లవం

భారతదేశ స్వాతంత్ర్య సమరంలో దేశవ్యాప్తంగా శ్వేతజాతీయుల పాలనకు వ్యతిరేకంగా చేపట్టిన "ఆగస్టు విప్లవం"గా పేరు గాంచిన అహింస, అవిధేయత యుత ఉద్యమం ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించింది. భారత జాతీయ ఉద్యమం అనేకానేక దేశాల వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలకు ఉత్తేజకంగా నిలిచింది. 1867లో దాదాభాయి నౌరోజి ఈస్ట్ ఇండియా కంపెనీ (భారతీయ తూర్పు సంఘం) స్థాపించారు. సురేంద్రనాథ్ బెనర్జీ ఇండియన్ నేషనల్ అసోసియేషన్ (భారత జాతీయ సంఘం)ను స్థాపించడం జరిగింది. పదవీ విరమణ చేసిన బ్రిటన్ ప్రభుత్వ ఉద్యోగి అలన్ హ్యూమ్ ప్రోత్సాహంతో ముంబాయిలో సమావేశమైన 73 మంది భారత ప్రతినిధులు, భారత జాతీయ కాంగ్రెస్ కు అంకురార్పణ గావించారు. పాశ్చాత్య విద్యాభ్యాసకులైన వారు, పాత్రికేయ, విద్యారంగ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీలో సిద్ధాంతాలు లేకుండా బ్రిటిష్ పాలన పట్ల సానుకూలత వ్యక్త పరిచారు. తమ తీర్మానాలను వైస్రాయ్, కొన్ని సార్లు బ్రిటిష్ పార్లమెంటుకు పంపడానికి పరిమితమైనారు. నిజానికీ కాంగ్రెస్ నాడు నగరాలలో నివసించిన శిష్ట జన వర్గానికి మాత్రమే పరిమితమైంది. కాంగ్రెస్ వాదులు తమను తాము స్వామి భక్తులుగా భావిస్తూ, బ్రిటిష్ సామ్రాజ్య భాగంగానే, తమ దేశ పరిపాలనలో భాగస్వామ్యాన్ని ఆశించి మాత్రమే, కార్యకలాపాలు కొనసాగించారు. దాదాభాయి నౌరోజీ బ్రిటీషు వారి హౌస్ ఆఫ్ కామన్స్ కు పోటీ చేసి, గెలిచిన "ప్రప్రథమ భారతీయుని"గా నిలిచారు. తిలక్ మొదటి సారిగా "స్వాతంత్ర్యం నా జన్మ హక్కు" అని ఎలుగెత్తి నినదించిన జాతీయ వాది. తిలక్, భారతీయ సంస్కృతిని, చరిత్రను, విలువలను నిర్లక్ష్యం చేస్తూ, కించపరిచిన బ్రిటిష్ విద్యా వ్యవస్థను తీవ్రంగా నిరసించారు. జాతీయ వాదులకు భావ ప్రకటనా స్వేచ్ఛ లేకుండడాన్ని సహించ లేక పోయాడు. అందుకే స్వరాజ్యమే ఎకైక మార్గమని నమ్మాడు. ప్రజలు, బ్రిటిష్ వారిపై తిరగబడడమే స్వరాజ్య సాధనా మార్గమని విశ్వసించాడు. బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతిరాయ్ లు, తిలక్ ను సమర్పించారు. లాల్, బాల్, పాల్ జాతీయ వాదానికి రూపు రేఖల కల్పనలో కృతకృత్యులు కావడం, గాంధీజీ దక్షిణ ఆఫ్రికా నుండి భారత్ రాక, అనంతర సత్యాగ్రహ ఉద్యమ ఆచరణ, అహింసా పూరిత సహాయ నిరాకరణ ఉద్యమ ఫలితంగా లక్షలాది మంది భారతీయులలో పోరాట స్ఫూర్తిని తేగలిగింది. 1919 ఏప్రిల్ 13 నాటి ఆందోళన, జలియన్ వాలా బాగ్ (అమృత్సర్ మారణకాండ) దురంతం డయ్యర్ నేతృత్వంలో 1651 రౌండ్ల కాల్పులకు379 మంది మరణించినట్లు, 1137 మంది గాయాల పాలైనట్లు బ్రిటిష్ అధికారుల, 1499 మంది మృతి చెందిన, భారతీయుల అంచనా సంఘటన, దేశవాసులు క్రోధాగ్నికి రగిలింప చేసింది. మొదటి సహాయ నిరాకరణ 1920 లో స్వరాజ్య సాధనా లక్ష్యంతో కాంగ్రెస్ పునర్ వ్యవస్థీకరణ, 1922 లో గాంధీ 2 ఏళ్ల కారాగార వాసం, 1928లో సైమన్ కమిషన్ సిఫార్స్ తిరస్కరణ, భారత రాజ్యాంగ నిర్మాణానికి, మోతీలాల్ నెహ్రూ ఆధ్వర్యంలో ముసాయిదా సంఘ ఏర్పాటు, 1929 డిసెంబర్ లోగా స్వపరి పాలన హోదా ఇవ్వకుంటే, సత్యాగ్రహ ఉధృత తీర్మానాలు, పెరిగిన రాజకీయ అసంతృప్తి, లాహోర్ లో జరిగిన చారిత్రాత్మక సమావేశంలో సంపూర్ణ స్వతంత్ర సాధన పిలుపుకు క్రమానుగత హేతువులైనాయి. 1930 జనవరి 26న దేశం మొత్తం సంపూర్ణ స్వాతంత్ర్య దినం పాటించాలని నిర్ణయమైంది. దేశ రాజకీయ వాదులు, విప్లవకారులు ఒక్కటి కావడానికి ఈ నిర్ణయం కారణభూతమైంది. 1930 మార్చి 22 నుంచి ఏప్రిల్ 6 వరకు ఉప్పు సత్యాగ్రహంగా విలువబడే 400కి.మీ.ల కాలినడక దండియాత్ర, 1931లో గాంధీ – ఇర్విన్ ఒప్పందం కుదిరినా, భగత్ సింగ్ ఆయన ఇరు సహచరులు సుఖదేవ్, రాజ గురులకు మరణ శిక్షలతో దేశవ్యాప్త నిరసనలు వెల్లువెత్తాయి. 1932 లో గాంధీ తిరిగి సత్యాగ్రహాన్ని చేపట్టారు. అనంతర పరిణామాలలో ఇలా దశాబ్దకాలం పాటు కొనసాగిన వివిధ రూప ఆందోళనలు, సత్యాగ్రహాలు, నిరసనలు, బాంబుల దాడులు, దహనాలు క్రమంలో 1942 ఆగస్టు,8 న చారిత్రాత్మక సంఘటనలో ముంబాయి గొవాలియా బ్యాంక్ మైదానంలో "కరో యా మరో" అని నినదించిన గాంధీజీ, భారత దేశం విడిచి పోవాలని (క్విట్ ఇండియా) హెచ్చరిక జారీ చేస్తూ, ఉద్యమ ఉధృతికి శ్రీకారం చుట్టారు. ఆగస్టు 9న ఉద్యమం ప్రారంభమైంది. సుదీర్ఘ అహింసాయుత ఉద్యమాల ఫలితంగా 1947 ఆగస్టు 15న భారతీయుల చిరకాల స్వప్నం సాకారమైంది. స్వాతంత్ర్యం సిద్ధించింది.

# సామాజిక జీవితాన్ని అక్షరబద్ధం చేసిన యశోదారెడ్డి



ఆమె తెలంగాణ గర్వించ దగిన సాహితీ మూర్తి. తెలంగాణ సజీవ భాషను తన రచనల్లో వాడి పలువురి మన్ననలు పొందిన సాహితీవేత్త. ఆకాశవాణిలో తెలంగాణ మాండలికం లో ప్రసంగం చేసిన తొలి రచయితగా పేరు గడించారు. తెలుగు ప్రాచీన సాహిత్యంపై ఆమె చేసిన ప్రసంగాలు బహు పండిత ప్రశంసా పాత్రాలు అయినాయి. ఆమె పలు రచనలు మన్ననలకు నోచుకున్నాయి. ఆమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలుగా పని చేసి గుర్తింపు పొందిన పాకాల యశోదారెడ్డి. "పాకాల యశోదారెడ్డి సంస్కృతాంధ్ర భాషల్లో విదుషీ మణి, పరిశోధకురాలు, సాహిత్య విమర్శకురాలు. వచన కవిత్వం కూడా వ్రాసారు. ఆమె వేదికలమీద అనర్గళంగా ఉపన్యసించి మంచి వక్తగా పేరు తెచ్చుకున్నారు. ఆమె వాగ్ధాటికి శ్రోతలు తన్మయులయ్యే వారు. అచ్చమైన తెలుగు, సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో కూడిన ప్రసంగాలు విన ఇంపుగా ఉండేది. ఆమె దివాకర్ల వేంకటవధాని శిష్యురాలు. 1950 దశకారంభం నుంచే ఆమె ఆలిండియా రేడియోలో "మహాలక్ష్మి ముచ్చట్లు" అని వినిపించేది. యశోదా రెడ్డి (ఆగష్టు 8, 1929 – అక్టోబర్ 7, 2007) ప్రముఖ రచయిత్రి. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యులుగా పనిచేసి, పదవీ విరమణ గావించారు. పలు సాహిత్య విమర్శనా గ్రంథాలు రాశారు. కథా సంపుటాలను వెలువరించారు. పాకాల యశోదారెడ్డి 1929, ఆగష్టు 8 న పాలమూరు జిల్లా ( నాగర్‌కర్నూల్ జిల్లా), బిజినేపల్లిలో సరస్వతమ్మ, కాశిరెడ్డి దంపతులకు ఆమె జన్మించారు. యశోదారెడ్డి మూడవ తరగతి వరకు మహబూబ్ నగర్ లో, ఉన్నత పాఠశాల విద్యను హైదరాబాద్, నారాయణగూడ లోని బాలికల ఉన్నత పాఠశాలలోను పూర్తి చేశారు. రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి ప్రోత్సాహంతో కళాశాల విద్య కొనసాగించి, ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి తెలుగు, సంస్కృత భాషలలో స్నాతకోత్తర విద్య పూర్తి చేశారు. జర్మన్ భాషలో, భాష శాస్త్రంలో డిప్లొమా చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లోనే తెలుగులో హరివంశాలు" అను అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. 1976లో అలీఘర్ విశ్వ విద్యాలయం నుండి డి.లిట్ అందుకున్నారు. యశోదారెడ్డికి హిందీ, ఉర్దూ, కన్నడ భాషల్లో ప్రావీణ్యంతో పాటు, జర్మన్ భాష తో కూడా పరిచయం ఉండేది. ఆమె భర్త ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పి. టి. రెడ్డి గా సుపరిచితులైన పాకాల తిరుమల్ రెడ్డి. జె.జె.ఆర్ట్ కళాశాలలో చదువుకుని, కొన్నాళ్ళు లాహోర్లో పనిచేసి హైదరాబాదు తిరిగి వచ్చిన తిరుమలరెడ్డి, ఆమె వక్తృత్వ ప్రతిభను చూసి, పి.టి.రెడ్డి ఆకర్షితుడై 1947లో ప్రేమ వివాహం చేసుకున్నారు. తిరుమల్ రెడ్డి గీసిన అనేక చిత్రాలకు ఆమే స్ఫూర్తి. యశోదారెడ్డి కూడా స్వతహాగా కళాపిపాసి. ఆమె రకరకాల ఇత్తడి విగ్రహాలను హాబీగా సేకరించే వారు. పి.టి రెడ్డి సాంగత్యంతో వాటిలోని కళానైపుణ్యాన్ని, వైటభవాన్ని ఆమె గుర్తించ గలిగేవారు. భర్త చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేసినపుడు ఒక కార్యకర్తగా పని చేసి అది విజయవంతం అయ్యేందుకు దోహదపడేది. 1955లో హైదరాబాద్, కోఠి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా ఉద్యోగ జీవితం ప్రాంభించారు. తరువాత రీడర్‌గా, ప్రొఫెసర్‌గా ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పనిచేసి, ఎందరో పరిశోధకులకు మార్గదర్శియై, 1989లో పదవీ విరమణ పొందారు. ఆమె ధర్మశాల, ఎచ్చమ్మ కథలు తదితర కథా సంపుటాలను వెలువరించారు. యశోదా రెడ్డి వందకు పైగా కథలు వ్రాసినా వాటిలో 63 మాత్రమే పుస్తక రూపంలో రావడం జరిగింది. ఆమె ప్రచురించిన మూడు కథా సంపుటాల్లో, మావూరి ముచ్చట్లు (1973) కథా సంపుటి 1920–40 నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రీకరిస్తే, ఎచ్చమ్మ కథలు (1999) 1950–70 నాటి తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు, ధర్మశాల (2000) కథా సంపుటి 1980–1990 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులకు దర్పణం పట్టింది. ఈ మూడు కథా సంపుటాల్లో ఈమె తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, సామాజిక జీవితాన్నిఅక్షర బద్ధం చేశారు. మావూరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలు, పాలమూరు జిల్లా మాండలికంలో వ్రాస్తే, ధర్మశాల కథా సంపుటిని మాత్రం వ్యవహారిక తెలుగు భాషలో లిఖించారు. యశోదారెడ్డి కథలు తెలంగాణ జనజీవన సంస్కృతిను, తెలంగాణా మాండలిక నుడికారానికి అద్దం పడతాయి. ఎచ్చమ కథలకు ముందుమాటలో "ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఆ భాష ఆ జాతికి ప్రత్యేకమైన ఆచార వ్యవహార, ఆర్థిక, రాజకీయ, సామాజిక మూలధాతువులను జీర్ణించుకొని రససిద్ధిని పొంది జాతీయాల్లో, పలుకుబళ్లలో, సామెతల్లో పొందుపడి ప్రభుత్వాన్ని నెరుపుతుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు, తలలు పండినవారి అనుభవాన్ని వీడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపుసొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి. ప్రాణ ధాతువుల వంటివి అని అభిప్రాయడిన యశోదారెడ్డి...తన కథల నిండా తెలంగాణ నుడికారపు సొంపులకు పెద్దపీట వేశారు. యశోదారెడ్డి కథారచయిత్రిగానే కాకుండా కవయిత్రిగా కూడా ప్రసిద్ధులే. ఆమె రాసిన కవితలు అనేక పత్రికలలో ముద్రించ బడ్డాయి. స్వయంగా తానే తన కవితలను ' ఉగాదికి ఉయ్యాల , భావిక అనే రెండు సంపుటాలగా వెలువ రించారు. మలేషియాలో జరిగిన తెలుగు సమ్మేళనంలో కవయిత్రిగా పాల్గొని, ప్రశంసలందు కున్నారు. పారిజాతా పహరణం, ఉత్తర హరివంశం, తెలుగు సామెతలు, ఆంధ్ర క్రియా స్వరూపమణి దీపిక మొదలగు పుస్తకాలకు సంపాదకత్వం వహించి, విలువైన పీఠికలను రాసి, వెలువరించారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీ, సంగీత అకాడమీలలో సభ్యురాలిగా పని చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్, జానపద కళా సాహిత్య సంస్థలతో ఆమెకు అనుబంధం ఉండేది. యశోదారెడ్డి 2007, అక్టోబర్ 7 న హైదరాబాదులో మరణించారు.

# మహిళలకు స్ఫూర్తి ప్రదాత




శతాబ్దాల శ్వేత జాతీయుల పాలనలో అష్టకష్టాలు అనుభవించి, ఆంగ్లేయుల దాస్య శృంఖలాలను తెంచు కునేందుకు ఎందరో పోరాట పటిమను, తెగువను చూపించారు. భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారు. తమ సర్వస్వం స్వాతంత్ర సాధనకోసం త్యాగం చేసిన వారు ఎందరో ఉండగా, మగ వారితో సమానంగా కొంత మంది మహిళలు కూడా తెగించి స్వేచ్ఛా భారతం కోసం పోరాటం సల్పిన ఘన చరిత్ర ఉంది. సాంప్రదాయాలకు, కట్టుబాట్లకు అధిక ప్రాముఖ్యత ఇచ్చే రోజుల్లో మహిళలు స్వతంత్ర పోరాటంలో పాల్గొని భారతదేశ పౌరుషాన్ని చాటిన సందర్భాలు మరచి పోలేనివి. తాము అబలలము కామని, త్యాగాలకు వెరవమని నిరూపించి, తెగించి బ్రిటీషర్లతో పోరాడారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాము లయ్యారు. అలాంటి వారిలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సేవకు రాలు సూర్యదేవర రాజ్యలక్ష్మీ దేవి ముఖ్యులు. సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి (మే 18, 1914 – ఆగష్టు 8, 2010) కృష్ణాజిల్లా నందిగామ తాలూకా వీరుల పాడులో మే 18, 1914లో వాసిరెడ్డి సీతా రామయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. ఆమె గురువు అతను కవి, పండితుడు జంగా హనుమ య్య చౌదరి ఉత్తమ విషయ పరిజ్ఞానాన్ని బోధించి, విద్వత్తు కలిగించారు. సూర్య దేవర నాగయ్యతో రాజ్యలక్ష్మీ దేవికి పదేళ్ళ వయస్సులో వివాహ మై, ఆమెక 16 ఏళ్ళకు అత్తవారింటికి వచ్చేవరకు విద్యా వ్యాసంగాలు కొన సాగించారు. వీరులపాడులో గ్రంథాలయాన్ని వినియోగించు కుని, తాపీధర్మారావు, కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, త్రిపురనేని రామ స్వామి చౌదరి వంటి సంఘ సేవకులు రచించిన గ్రంథాలను రాజ్యలక్ష్మీదేవి ప్రతి రోజూ తెచ్చుకుని చదివి అవగాహన చేసుకునేవారు. ఇవన్నీ ఆమెలో స్వతంత్ర్య భావాలను, స్వేచ్ఛాభిలాషను పెంచాయి. 1920లో గాంధీజీ ఇచ్చిన పిలుపు విని దేశసేవకు నడుం బిగించారు. 1930లో ఉప్పు సత్యా గ్రహంలో పాల్గొనాలని అనుకున్నా, ఆమె జెట్కలుశిక్ష అనుభవించటానికి, సత్యా గ్రహం చేయటానికి భర్త, ఇంట్లో పెద్దలు అంగీకరించలేదు. రాట్నంపై నూలు వడకటం, హిందీ నేర్చుకోవటం, ఖాదీ ధారణ అక్కడ పరిపాటి. ఉద్యమం ప్రచారం చేస్తూ రాజ్యలక్ష్మీదేవి దగ్గర బంధువెట్కన అన్నపూర్ణమ్మతో శాసనోల్లంఘన చేయతల పెట్టారు. జాతీయ గీతాన్ని ఆలపిస్తూ శాసనధిక్కార నినాదాలు ఊరేగింపుగా వెళ్లగా పోలీసులు అరెస్టు చేశారు. శిక్ష గురించి న్యాయమూర్తుల ఇళ్ళలో సైతం స్త్రీలు వీరికి అండగా నిలవడంతో ఆ శిక్ష రద్దు చేసి నామమాత్రపు శిక్షను విధించగా, రాజ్యలక్ష్మీదేవిని రాయవేలూరు జెట్కలుకు తరలించారు. రాజ్యలక్ష్మి ఖాదీ ప్రచారం, మహిళా ఉద్యమం, రాజకీయ కార్యకలాపాలు కొనసాగిస్తూ, కష్టపడి చదివి రాష్ట్రభాష పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు.

అస్పృశ్యతా నివారణ కోసం ఆమె తన వంతు కృషి చేశారు. హరిజన స్త్రీలను అందరితో పాటు గౌరవించేవారు. 1940లో వ్యక్తి సత్యాగ్రహం ఆరంభమైంది. గుంటూరు జిల్లాలో ఆ సత్యా గ్రహం చేయడానికి అనుమతి లభించిన తొలిస్త్రీ రాజ్యలక్ష్మి. 1941 జనవరి 30లో బాపట్ల తాలూకాలోని బ్రాహ్మణ కోడూరులో ఆమె సత్యాగ్రహం చేశారు. పోలీసులు అరెస్ట్ చేసి, రెండు నెలల జెట్కలు శిక్ష, వందరూపాయల జరిమానా విధించారు. ఆమె జెట్కల నుండి విడుదలెట్క మద్రాసులోని ఆంధ్ర మహిళా సభకు చేరుకున్నారు. తరువాత తెనాలి వెళ్ళి ట్యుటోరియల్ కాలేజిలో చేరి బెనారస్ మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఆమె చేబ్రోలు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉండి మహిళా భ్యున్నతికి దేశాభ్యుదయానికి పాటు పడ్డారు. క్విట్ ఇండియా ఉద్యమంలో రాజ్యలక్ష్మీదేవిని శాసనధిక్కార శాఖ సభ్యురాలిగా నియమించారు. ఆమె రహస్యంగా జిల్లాలన్నీ తిరిగి ప్రజలచే శాసన ధిక్కారం చేయించారు. పోలీసుల నుండి ఆమెను దేశభక్తులు కాపాడే వారు. రాజ్యలక్ష్మీదేవి 1941లో చేబ్రోలులో జాతీయ మహిళా విద్యాలయాన్ని స్థాపించారు. ఆ తరువాత అక్టోబరు 1945లో ఆంధ్ర రాష్ట్ర మహిళా రాజకీయ పాఠశాలను ప్రారంభించారు. భారత దేశానికి 1947 ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్యం సిద్ధించినా, నెట్కజాము ఏలు బడిలో ఉన్న వారికి విముక్తి కలగలేదు. రాజ్యలక్ష్మీదేవి విరాళాలు, చందాలు పోగుచేసి నెట్కజాం వ్యతిరేక పోరాట నాయకు లకు తమ సంఘీభావాన్ని తెలిపారు. రాజ్యలకీదేవి వ్యక్తి గతంగా నెట్కజాం వెళ్ళి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాదు సంస్థానం స్వతంత్ర భారత దేశంలో విలీనమయ్యే వరకు ఆమె అక్కడి వారితో కలసి పోరాటం సాగించారు. 1950లలో తెలుగు దేశం అనే పత్రిక నడిపారు. మహిళాభ్యుదయ సంస్థలో మల్లాది సుబ్బమ్మ తదితరు లతో కలిసి మద్యపానానికి వ్యతిరేకముగా పోరాటం చేశారు. రాజ్యలక్ష్మి ఆగష్టు 8, 2010 న మరణించారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలి

**ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ(మిత్రకృష్ణ)**

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు07(సూర్యరేఖ)** న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా ఉద్దేశ్యం బీసీల హక్కుల పరిరక్షణకై చేస్తున్న మరో ఉద్యమమని ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ(మిత్రకృష్ణ) తెలిపారు.పీసీసీ నేతృత్వంలో జంతర్మంతర్ వద్ద నిర్వహించిన మహా ధర్నాకు మద్దతుగా పార్టీ శ్రేణులతో కలసి ధర్నాలో పాల్గొన్న మిత్ర కృష్ణ మంత్రులను,పలువురు ప్రముఖులను కలిశారు.ఈ సందర్భంగా వారు చరవాణిలో మాట్లాడుతూ. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వంపై ఈ యుద్ధం కేవలం తెలంగాణది మాత్రమే కాదని,యావత్ దేశానిదని మిత్ర కృష్ణ పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంటు చట్టబద్దత చేయాలని డిమాండ్ చేశారు.అణగారిన వర్గాల్లోని ప్రతీ భారతీయుడికి



అధికారంలో భాగస్వామ్యంలో,పురోగతి కోసం జరుగుతున్న యుద్ధమన్నారు.రాష్ట్రపతి బీసీ బిల్లును పరిశీలించి ఆమోదిస్తారని ఆశిస్తున్నట్లు మిత్ర కృష్ణ ఆకాంక్షించారు.బీసీ రిజర్వేషన్ల చట్టం



సామాజిక న్యాయానికి నాంది పలుకుతుందని,బీసీ రిజర్వేషన్లను సాధించడం కోసమే కాంగ్రెస్ పార్టీ ఈ భారీ నిరసన చేపట్టిందని పేర్కొన్నారు.

## బెల్లంపల్లి 'పాఠశాలకు నష్టం లేకుండా చూడాలి

**మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం**



**బెల్లంపల్లి,ఆగస్టు 07(సూర్యరేఖ)** బెల్లంపల్లిలో రోడ్డు వెడల్పు పనుల నేపథ్యంలో, జడ్పీహెచ్ఎస్ బాలికలు పాఠశాలకు నష్టం కలగకుండా చూడాలని అధ్యాపకులు మున్సిపల్ కమిషనర్ రమేష్ ను కోరారు.ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.విద్యాసంస్థకు నష్టం వాటిల్లితే విద్యార్థుల భవిష్యత్తుకు ఆటంకం ఏర్పడుతుందని పాఠశాల భద్రతను దృష్టిలో ఉంచుకొని పనులు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## చేనేత బట్టలు ధరించండి, చేనేతను ప్రోత్సహించండి

**అంబటి శ్రీనివాస్**

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 07(సూర్యరేఖ)** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్లెస్ రోడ్ లోని పీపుల్స్ ప్లాజాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత,జౌళి శాఖల ఆధ్వర్యంలో హ్యాండ్లూమ్ ఎక్స్పో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ మేయర్ గుండు సుధాకర్ రాణి పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్,లు మర్యాదపూర్వకంగా స్వాగతం పలుకుతూ పుష్ప గుచ్ఛం అందజేసి చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి



యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ. దేశ ప్రజలు చేనేత బట్టలు ధరించాలని తద్వారా చేనేతను ప్రోత్సహించండాం జరుగుతోందని అన్నారు. గుండు సుధాకర్ రాణిని కలసిన వారిలో అంకం శ్రీనివాస్ సంగిశెట్టి నరేందర్,ముదిగొండ నర్సింగ్,అంబటి సంతోష్,తదితరులు పాల్గొన్నారు

## రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఘోర పరాభవం తప్పదు..

**బిజెపి గోల్కొండ అధ్యక్షుడు ఉమా మహేందర్.**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు07 (సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయానికి దోహద పడతాయని ఆ పార్టీ గోల్కొండ అధ్యక్షుడు ఉమా మహేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వలన ప్రజలకు ఎలాంటి మేలు జరగడం లేదనే విషయాన్ని గడపగడపకు పార్టీ శ్రేణులు వివరించి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన కోరారు.రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి మంచి ఆధరణ లభిస్తోందని,ఇదే జోరును కొనసాగించి రాబోయే ఏ ఎన్నికల్లో నైనా కాంగ్రెస్ ను మట్టికరిపిస్తామని తెలిపారు.ఎన్నికల్లో ఓటమిని ముందే గుర్తించిన కాంగ్రెస్ నాయకత్వం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడానికి జంకుతోందని ఎద్దేవా చేశారు. బిసి రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న మోసం ఆడుతున్న నాటకాలకు చరమగీతం పాడుతామని స్పష్టం చేశారు. ఎంపిటీసి జడ్పిటీసి, సర్పంచ్ మున్సిపాలిటీ సింగిల్ విండో ఏ ఎన్నికలైన ఎప్పుడు వచ్చిన కమలం జెండా ఎగరడం ఖాయమన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ బిసిలపై కపట నాటకంతో బిసిలకు మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి ప్రజలకు వివరించుతూ చైతన్య పరచడానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం..

**నేతకాని సంక్షేమ సంఘం నాయకులు**




**బెల్లంపల్లి,ఆగస్టు07(సూర్యరేఖ)** మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై మాల గురిజాల గ్రామానికి చెందిన గోమాస శ్రీకాంత్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్లు నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్రనాయకులు వెల్లడించారు. గురువారం టేకుల బస్తీలోని బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలోని సమావేశంలో రాష్ట్ర నాయకులు కలలి నరసయ్య గోమాస రాజంలు మాట్లాడుతూ...ఈ సందర్భంగా వాక్యాలు మాట్లాడిన గోమాస శ్రీకాంత్ మాజీ ఎమ్మెల్యే చిన్నాయ్యకు బేశారత్ గా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో అతని ఇంటిముందు ధర్నాని చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కలాలి నరసయ్య రాష్ట్ర కార్యదర్శి గోమాస రాజం,నాయకులు గోమాస వినోద్,దుర్గం హరికృష్ణ,జాడి రమేష్,దుర్గం సురేష్,తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు,కాలనీవాసులు






**మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**

**ఉప్పల్,ఆగస్టు07(సూర్యరేఖ)** మల్లాపూర్ 5వ డివిజన్ లోని గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్ -2కి నూతన డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం కోసం సుమారు రూ.48 లక్షల రూపాయలు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారు.ఈ సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ... కాలనీవాసులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లాపూర్ అభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు మంజూరు చేస్తూ అభివృద్ధికి పాటుపడుతున్న ఆయనకు మల్లాపూర్ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దం తూరి రాజుగౌడ్,జెమిలా బేగం, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగూర బాలరాజ్, ఎస్సి.సెల్ అధ్యక్షులు మనోహర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ జైనాబి పర్వతాలు ముజీద్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్,ప్రణీత్,అజీమ్ కాలనీ అధ్యక్షులు అల్తాఫ్ మురళి విజయ్ ప్రశాంత్ నాయకులు కాలనీ పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టనున్న మనోజ్





**బెల్లంపల్లి,ఆగస్టు07(సూర్యరేఖ)** బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టనున్న మనోజ్ కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీబుగ్గ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.గురువారం ఉదయం తల్లిదండ్రులతో కలిసి ఆలయ పంచామృత రుద్రాభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ దర్శనం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా నూతన సబ్ కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్పర్సన్ మాసాడి శ్రీదేవి శ్రీరాములు,ఎక్స్ సర్పంచ్ జిల్లపల్లి స్వరూప వెంకటస్వామి,ములుకూరి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్రం వెంటనే ఆమోదించాలి..

**మామిడి మాధవి.**

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు07(సూర్యరేఖ)**పీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఆమోదించాలని కోరుతూ నిర్వహించిన మహా ధర్నాకు కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మామిడి మాధవి నేతృత్వంలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సంతోష్ గౌడ్,కాంగ్రెస్ కార్యకర్తలు షకీలా బేగం వనజ,లతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మామిడి మాధవి మాట్లాడుతూ. తెలంగాణాలో విద్య ఉద్యోగాలు రాజకీయాల్లో సీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను రిజర్వేషన్ల పరిమితిని తొలగించే ఆర్డినెన్సును కేంద్రం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేసారు.42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి రాష్ట్రపతికి పంపించారని,నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదన్నారు. కేంద్రం బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టామని స్పష్టం చేశారు.కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్



రాహుల్ గాంధీ సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారని గుర్తు చేసారు.

# శ్రీనల్ల పోచమ్మరేణుక ఎల్లమ్మ దేవాలయాలను సందర్శించిన నందికొండ పీఠాధితులు జగద్గురు డాక్టర్ శ్రీకాంతేంద్ర స్వామి





పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్,కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్రావు,కక్కిరేణి చేతన హరీష్

**ఉప్పల్,ఆగస్టు07(సూర్యరేఖ)** నందికొండ పీఠాధీశులైన జగద్గురు శ్రీశ్రీశ్రీ డా.శ్రీకాంతేంద్రస్వామి విజయయాత్రలో భాగంగా శ్రీనల్ల పోచమ్మ శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం కామాక్షిపురం వివేకనగర్,రామంతపూర్ దేవాలయాన్ని సందర్శించి భక్తులకు ప్రవచనాలు తెలియజేసి భక్తులకు ధర్మసందేహాలు ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది.దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ రామంత పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,ఉప్పల్ మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాసాచారి,తంగళ్ళపల్లి లింగం చారి ఈశ్వరచారి అశోక్ రాజా సత్యనారాయణ చారి నరసింహచారి రాములు సిలివేరు నరసింహ, నాగరాజు దుర్గేష్,ఉలుగొండ నారాయణదాసు తమ్మలి రవి,పలుగుల అంజయ్య పటేల్,కల్మకల లింగం,దర్శనాల సుధాకర్,శీలం సుధా అరుణ రంగమ్మ కిరణ్ మధుసూదన్ గౌడ్ రత్నం చారి మురళీధర్ చారి,సంజీవరెడ్డి,కూర ఆంజనేయులు విజయ్ రెడ్డి,వేముల తిరుపతయ్య, కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా సాయిమనోజ్ బాధ్యతల స్వీకరణ..



**బెల్లంపల్లి,ఆగస్టు07(సూర్యరేఖ)** బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టే ముందు కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీబుగ్గ రాజేశ్వర ఆలయంలో తల్లిదండ్రులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా సాయిమనోజ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఆర్డీఓ హరికృష్ణ,వివిధ మండలాల తహశీల్దార్లు,కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.సబ్ డివిజన్లోని రెవెన్యూ,ఇతర ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్సీ 6వ వార్షికోత్సవ వేడుకలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు 07(సూర్యరేఖ)** సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ 5వ వార్షికోత్సవ వేడుకలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గౌరవ అతిథులుగా కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుక ప్రారంభించారు. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ యువనాయకుల, సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీహరి ఒక్కరుగా ప్రారంభించి కార్పొరేట్ స్థాయిలో సంస్థను అభివృద్ధికి తీసుకొచ్చి 6వ వార్షికోత్సవ వేడుకను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.స్టార్టప్ సంస్థను స్థాపించాలనే నేటి తరం యువతకు శ్రీహరి మార్గదర్శకులు అని అభినందించారు.విద్యావంతులైన యువత ప్రభుత్వ ఉద్యోగాలకై ప్రయత్నిస్తూనే స్టార్టప్ కంపెనీలు, స్వయం ఉపాధి సంస్థలను స్థాపించాలని కోరారు.కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ...ఎస్ఆర్ సి,సి ఈఓ. తన్నీరు శ్రీహరి స్థానిక విద్యావంతులు ఎస్ఆర్ సి సంస్థను స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించడం యువతకు స్పూర్తిదాయకులని అభినందించారు.తాను ఉపాధి కల్పిస్తూ 70మంది ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా నిలవడం స్పూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్,మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బి.శివరామ కృష్ణ,కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏఎస్.రావ్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి,సిపిఎం నాయకులు కురునెల్లి వెంకట్,కాప్రా ప్రధానోపాధ్యాయులు వి. రామ్ రెడ్డి అతిథులుగా హాజరై ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి. పవన్ కుమార్,పడమటి మల్లారెడ్డి, బాబురావు కొబ్బనూరి నాగరాజు శ్రీధర్ రెడ్డి,సంతోష్ చారి,జి సత్యనారాయణ తోట కూర శ్రీకాంత్, మూర్తుజా బాలయ్య ప్రదీప్ అహ్మద్ ఆకుల సంతోష్ మనోజ్ కుమార్ కనకరాజు హరి విజయ్ దయ,తదితరులు స్థానిక నాయకులు ఎన్.మహేష్, సత్తయ్య సత్యనారాయణ కుమార్,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ ముట్యుయల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ నూతన కార్యవర్గం



**ఉప్పల్,ఆగస్టు 07(సూర్యరేఖ)**ఉప్పల్ ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ ఫస్ట్ లార్గెస్ట్ హైరైస్ గేటెడ్ కమ్యూనిటీ,హైదరాబాద్ ఈస్ట్ కన్సిస్టింగ్ -2 టవర్స్ ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటి మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసై టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.చైర్మన్‌గా ఎం.బాలకృష్ణ ప్రసాద్ వైస్ చైర్మన్ గా కె.శ్రీనివాస్ కార్యదర్శిగా ఎస్.వి.రమణ, కోశాధికారిగా గిరి ప్రసాద్ పోకల జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ వినయ్ కుమార్ నాగు డైరెక్టర్లుగా మూతల సురేంద్ర ఎ.జితేంద్రచారి కె.సురేందర్ రెడ్డి డి.రాము పి.సంతోష్,డాక్టర్ వెంకటేశ్వర్లు జైపాల్ రెడ్డి జి.ఉమేష్ డి.ప్రవీణ్ విజయ్ కె.బీర్వాల్,తదితరులు ఎన్నికయ్యారు.

## డ్రామాలొద్దు..డిక్లరేషన్ అమలు చేయండి

**ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ జంతర్ మంతర్ వద్ద ధర్నా..**

**రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,ఆగస్టు07 (సూర్యరేఖ)**బీసీ రిజర్వేషన్లపై డ్రామాలొద్దని. దమ్ముంటే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక..బీజేపీని బద్నాం చేస్తామంటే ఊరుకోబోమన్నారు.చిత్తశుద్ధి ఉంటే. ఇచ్చిన మాట ప్రకా రం 42 శాతం రిజర్వేషన్లు పూర్తిగా బీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు డ్రామాలు ఆపాలనన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని..అందుకే బీసీ రిజర్వేషన్ల పేరుతో మరోసారి నాటకాలాడుతోందన్నారు.ఎన్నికలొచ్చిన ప్రతిసారీ..కాంగ్రెస్ ఇలాంటివి ఎత్తులు వేయడం సాధారణమేనని వై.శ్రీధర్ ఎద్దేవా చేశారు.ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నా అందులో భాగమేనన్నారు.అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు.తీరా చూస్తే బీసీ బిల్లు పేరుతో అందులో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టాలనుకుంటోందన్నారు. మిగిలిన 32 శాతం రిజర్వేషన్లను మాత్రమే బీసీలకు ఇవ్వాలనుకుంటోందని. వాస్తవానికి మోదీ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ తెచ్చిన బీసీ బిల్లు వల్ల బీసీలకు ఒరిగేది 5 శాతం రిజర్వేషన్లు మాత్రమేనని...బీసీ బిల్లు ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమయ్యారని వై.శ్రీధర్ ఆరోపించారు.అసలు ఇది బీసీ డిక్లరేషన్ కానేకాదని...ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ మాత్రమేనని విమర్శించారు. రాజ్యాంగం మత పరమైన రిజర్వేషన్లకు విరుద్ధమన్నారు. బీసీలకే పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని స్పష్టం చేశారు.

## తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించి, విద్యార్థులతో సమపంక్తి భోజనం చేసినకార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్





**ఉప్పల్,ఆగస్టు07(సూర్యరేఖ)** మీర్ పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రుచిచూసి,విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్న భోజనంలో మెనూను ఖచ్చితంగా పాటించాలని మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన సరుకులను వాడాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించారు.అనంతరం మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే సరుకుల స్టోర్ ను పరిశీలించారు.సరుకుల వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు జానకి కుమారి,శాంత భాయ్,అరుణ దేవి మాధవి దేవి సరిత కృష్ణమూర్తి, పద్మ,కవిత,అనిత,కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మురళీ చారి,నిసార్ అహ్మద్,గోరి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్..



**నిజాంపేట,ఆగస్టు07(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రక్షాబంధన్ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే రాఖీలు కట్టించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి యాదగిరి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సోదర భావానికి నిలువెత్తు నిదర్శనం రాఖీ పండుగ అని అన్న చెల్లెలు అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలను పంచే ఈ రాఖీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్ ఉపాధ్యాయులు వెంకటస్వామి రవీందర్ శ్రీనివాస్ చారి,దేవయ్య, వందన,సిఆర్పి రాజు,ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన ఉప్పల్ చిల్కానగర్ ప్రధాన రహదారి కల్వర్టు పనులు పూర్తి చేస్తాం





కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**ఉప్పల్,ఆగస్టు 07(సూర్యరేఖ)** ఉప్పల్ చిల్కానగర్ ప్రధాన రహదారిలో రూ.17 లక్షలతో నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గురువారం పర్యవేక్షించారు.అనంతరం కార్పోరేటర్ గీతాప్రవీణ్, మాట్లాడుతూ...బాక్స్ డ్రైన్ నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని,బాక్స్ డ్రైన్ పనులను త్వరతగతిన పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ఉప్పల్ నుండి చిల్కానగర్‌కు ఎక్కువ మంది ప్రజలు ఉపయోగించే రోడ్డు కాబట్టి,వేరే ప్రాంతాలకు వెళ్లడానికి కూడా ఇది ప్రధాన రహదారి కాబట్టి అధికారులు దీనిపై అధిక చొరవ చూపి వీలైనంత తొందరలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఈ. వెన్నెలగౌడ్ ఏ.ఈ. రాధిక, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,బాణాల నారాయణ రెడ్డి షఫీ గడ్డ బాలు,బంటి గౌడ్,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,తదితరులు పాల్గొన్నారు.

## మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**నిజాంపేట,ఆగస్టు07(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గురువారం మినీ వాటర్ ట్యాంక్ ను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామాలలో మినీ వాటర్ ట్యాంకులు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని నీటిని వృధా చేయకుండా వాటర్ ట్యాంకులను వినియోగించుకోవాలన్నారు. గ్రామాలలో నీటి కొరత లేకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, తిరుమల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి, డైరెక్టర్ బాజా రమేష్,అబ్బారెడ్డి,అమర సేనా రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయాల్లో రక్షాబంధన్ వేడుకలు



**రాజేంద్రనగర్,ఆగస్టు07(సూర్య రేఖ) :** ప్రతి ఒక్కరూ సాటి వారితో సోదర,సోదరీ భావంతో మెలగాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీ రమేష్ గౌడ్ అన్నారు. తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,వివిధ స్కూళ్లలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ..రక్షాబంధనం అనేది అన్నా చెల్లెల అనుబంధం ఏ కాకుండా అనేక విధాలుగా కూడా పూర్వ తరాల నుంచి వాడుకలో ఉందని విద్యార్థుల తమ లక్ష్యాలను ఛేదించే విధంగా ప్రతి ఒక్క విద్యార్థి కూడా కన్న తల్లిదండ్రుల ఆశయాలను,గురువుల నమ్మకాలను నిలబెట్టే విధంగా ఉన్నతమైన చదువులు చదువుకుని ఉన్నతమైన స్థానంలో ఒక ఎదగడానికి మనమందరం కూడా కంకణబద్దులం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో చందు,గణేష్ పాల్గొన్నారు.

## జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బిసి సెల్ ను ప్రారంభించనున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**రాజేంద్రనగర్,ఆగస్టు07(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం బిసి సెల్ ను రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభిస్తారని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.రాజేంద్రనగర్ లోని పరిపాలన భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిసి సెల్ కార్యాలయాన్ని మంత్రి లాంచనంగా ప్రారంభిస్తారు.ఇటీవల జరిగిన విశ్వవిద్యాలయ పాలక మండలి సమావేశంలో ఎస్సీ,ఎస్టీ సెల్ తరహాలో యుజిసి మార్గదర్శకాలను అనుసరించి బిసి సెల్ ను ఏర్పాటు చేయడానికి పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించిందని ఉపకులపతి వివరించారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధన బోధనేతర బిసి ఉద్యోగులు, విశ్వవిద్యాలయంలో చదువుతోన్న బిసి విద్యార్థుల సంక్షేమం కోసం ఈ సెల్ పనిచేయనుందని చెప్పారు. విద్యా,ఉద్యోగాలలో బిసిల వాటాను సక్రమంగా పాటించేలా చూడటం, వాటా ప్రకారం ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం,ప్రవేశాలలో కచ్చితంగా బిసి రిజర్వేషన్లు అమలయ్యేలా ఈ విభాగం పర్యవేక్షించనుందన్నారు.నూతనంగా ఏర్పాటైన బిసి సెల్ కు ప్రొఫెసర్ స్థాయి అధికారి సిహెచ్ దామోదర రాజుని ఆఫీసర్ ఇన్ ఇన్చార్జిగా నియమిస్తూ విశ్వవిద్యాలయం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని కాకతీయ,ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో ఇదివరకే బిసి సెల్ ఏర్పాటు చేశారని అదే తరహాలో జయశంకర్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వివరించారు.శుక్రవారం జరిగే కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్,రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు,ఉద్యోగులతోనూ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం అవుతారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో చేపట్టే ప్రవేశాలు, నియామకాలు,పదోన్నతులలో సామాజిక న్యాయం ను పాటించేందుకు ఈ సెల్ దోహదం చేస్తుందన్నారు.

# బాలాజీ మెడికల్ హాల్ ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఆగస్టు 07(సూర్యరేఖ)** కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ కుషాయిగూడ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ మెడికల్ హాల్ ని గురువారం ముఖ్య అతిథిగా హాజరై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు సుజాత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. సరసమైన ధరలకు అనుగుణంగా మందులు ప్రజలకు అందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాచారం కార్పొరేటర్ సాయి జన్ శేఖర్,కాప్రా డివిజన్ బీఆర్ఎస్ యువ నాయకుడు గోగికార్ శివకుమార్,డివిజన్-2కు చెందిన ప్రముఖ బీఆర్ఎస్ నాయకులు మైపాల్ రెడ్డి కుమారస్వామి, రహీం,మురళి పంతులు బద్రుద్దీన్ మహేష్ గౌడ్, రేగళ్ల సతీష్ రెడ్డి మల్లారెడ్డి జయకృష్ణ,సంపత్, కొండల్ గౌడ్,ఆనంద్,గోలి శీను గోవర్ధన్ చారి, సదాశివాచారి,హాజరై అభినందనలు తెలిపారు.

## ఢిల్లీలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్



**ఉప్పల్,ఆగస్టు 07(సూర్యరేఖ)** తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఉద్యమానికి మద్దతుగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,రాముగౌడ్, శ్రీకాంత్,లు ఢిల్లీలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాయకులు పార్టీ శ్రేణుల ఐక్యత,ఉద్యమ విజయంపై మంతనాలు జరిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి సృష్టిస్తున్నాయని,బీసీలకు న్యాయం జరగాల్సిన సమయం ఆసన్నమైందని వారు అభిప్రాయ పడ్డారు.మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,నాయకులకు,కార్యకర్తలకు,అభినందనలు తెలియజేస్తూ ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో సెల్ఫీ దిగారు.

## పెండ్యాల సాయిమాలిక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,ఆగస్టు07(సూర్యరేఖ)** ప్రజా సేవకు అంకితమై నిరంతరం పని చేసే శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం పెండ్యాల సాయిమాలిక్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సమక్షంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా సాయిమాలిక్ కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను పెండ్యాల సాయిమాలిక్ చేపడుతున్నారన్నారు. అలాంటి గొప్ప మనస్సు కలిగిన సాయిమాలిక్ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సమన్వయంతో కృషి చేయాలి..

ఏరియా జిఎం జి.దేవేందర్



**మందమర్రి,ఆగస్టు07(సూర్యరేఖ)** ఆగస్టు15న సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పరస్పర సమన్వయంతో అధికారులు ఏర్పాట్లు చేయాలని మందమర్రి ఏరియా జిఎం జి.దేవేందర్ అధికారులకు సూచించారు.గురువారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 15వ తారీకు జరుగు స్వాతంత్ర దినోత్సవ వేడుకల గూర్చి సంబంధిత అధికారులతో జనరల్ మేనేజర్ జి. దేవేందర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.జిఎం కార్యాలయంలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల పనులను శాఖల వారిగా సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఆ రోజు జరుగు కార్యక్రమంలో అలంకరణలు,సాంస్కృతిక కార్యక్రమాలు,ఉత్తమ ఉద్యోగులకు సన్మానాలు ఉంటాయని కావున అధికారులు,ఉద్యోగులు,యూనియన్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం. విజయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,ఎస్ఈ సివిల్ రాము డీజీఎం వర్క్ షాప్ దూప్ సింగ్,ఐఈడి (ఎస్ఈ)కిరణ్ కుమార్,ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం





**విద్య వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్..**
**పదేండ్లలో దోచుకోవడం దాచుకోవడమే పనిగా పెట్టుకున్న బీఆర్ఎస్..**
**నిజాంపేటలో నూతన రేషన్ కార్డులను అందించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**నిజాంపేట,ఆగస్టు07(సూర్యరేఖ)** పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం మండలానికి సంబంధించి 254 మంది నూతన రేషన్ కార్డు లబ్ధిదారులతోపాటు 1338 ఆడింగ్ మెంబర్ రేషన్ కార్డు పత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అభివృద్ధిలో ముందుకెళ్తుందన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, విద్యకు వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని. రానున్న మూడేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయక లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించక, డబుల్ బెడ్రూమ్ దళిత బంధు,బీసీ బందు,పేరిట దోచుకోవడం దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారే కాని ప్రజలకు ఏం చేసింది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులను అందించి సన్న బియ్యాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తామన్నారు.ఇది మాటల ప్రభుత్వం కాదని చేతలలో చేసి చూపించే ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు కలెక్టర్ నగేష్,ఆర్డీవో రమాదేవి తహసిల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ ఎంపీడీవో రాజిరెడ్డి,ఆర్ఐ,లు ఇమాద్ ప్రీతి,ఏవో సోమలింగారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ అమర సేనారెడ్డి పట్టణ అధ్యక్షుడు కోమ్మట బాబు,పంజా మహేందర్ యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్,జిట్టి మారుతి,బాజా రమేష్, భాజా రమేష్ వినోద్ శ్రీనివాస్ ఋషికేశ్ గరుగుల శ్రీనివాస్ అంజిరెడ్డి లక్ష్మణ్ గౌడ్,బోయిని చంద్రం కాస రాజేశం బన్నీ,తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ఘనంగా బిజెపి నేత పోతగాని గోపాల్ గౌడ్ జన్మదిన వేడుకలు





**ఉప్పల్,ఆగస్టు 07(సూర్యరేఖ)**నాచారం డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ జన్మదిన వేడుకలు డివిజన్ బిజెపి నాయకులు,కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు పార్టీలకు అతీతంగా నాయకులు,పలు కాలనీ సంఘాల సభ్యులు,కులసంఘాల నాయకులు జేఏసీ సభ్యులు వ్యాపారవేత్తలు కాలానీ వాసులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గోపాల్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని నాకు ప్రత్యక్షంగాను,పరోక్షంగా పార్టీలకు అతీతంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నాపై మీరు చూపిన ప్రేమ,అభిమానానికి నా కృత్ఞతలు.ఈ ప్రేమ అభిమానం ఎల్లపుడు నాపై ఇలానే ఉండాలని ఆక్షాకించారు.అదేవిదంగా అధికారం పదవి ఉన్న లేకున్నా ఎల్లపుడు ప్రజ సేవలో అందరికి అందు బాట్లో ఉంటానని నాచారం డివిజన్ అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు. మరోసారి అందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# చేనేత రంగాన్ని పునరుజ్జీవింపచేయడానికి యువతకు ముందుకు రావాలి





**తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ**

**రాజేంద్రనగర్,ఆగస్టు07(సూర్యరేఖ)** చేనేత రంగాన్ని పునరుజ్జీవింప చేయాలంటే యువత ముందుకు రంగంలోకి రావాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజ న్‌లోని ఆదర్శకాలనీలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆదర్శ చేనేత సహకార సంఘం అధ్యక్షులు పున్న కృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వాలు మరింత ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని,చేనేతకు చెందిన ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలను మెరుగుపర్చే విధంగా కార్యక్రమాలు ఉండాలన్నారు.సాంప్రదాయ వస్త్రాల తయారీలో చేనేతకారులు పోషించే పాత్ర అనన్యసమానమైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శులు కాశీగారి యాదగిరి,దొంత రాజు,రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం యువజన అధ్యక్షులు కొంపల్లి జగదీష్,ఏర్వ కుమారస్వామి,సంగ్గిశెట్టి లక్ష్మణ్,దస బాలరాజ్ వడిగా చర్ల మల్లేష్ దోర్నాల ప్రేమ్ కుమార్,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తవిడ బోయిన గిరిబాబు



**ఉప్పల్,ఆగస్టు07 (సూర్యరేఖ)** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఉద్యమానికి మద్దతుగా పాల్గొన్న రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి సృష్టిస్తున్నాయని బీసీలకు న్యాయం జరగాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తూ,ఈ ఉద్యమాన్ని విజయసంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యారని సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా స్నేహపూర్వక వాతావరణంలో సెల్ఫీ దిగారు.

## మోరిలోంచి రోడ్లపైకి మురికినీరు..

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు..**
**రామాయంపేటలో వింత పరిస్థితి.!**



**రామయంపేట,ఆగస్టు07(సూర్యరేఖ)** సాధారణంగా మురికినీరు రోడ్ల నుండి మోరుల (డ్రైనేజీ లైన్ల) వైపు పోవాలి.కానీ రామాయంపేట పట్టణంలో మాత్రం దీనికి విరుద్ధంగా,మోరుల నుంచే మురికినీరు రోడ్లపైకి వస్తుండడం నిజంగా వింత మరియు ఆందోళన కలిగించే విషయం..నిన్నటి వర్షానికి మోరిలు నిండిపోయి మురికినీరు రోడ్ల మీదికి పొంగిపొర్లిన ఘటన ప్రజలను తీవ్ర అసౌకర్యానికి గురిచేసింది.ఈ మురికినీరు పొంగిపొర్లే ప్రాంతాల్లో ప్రజలు నిత్యవసరాలకు అవసరమైన కూరగాయల మార్కెట్లు ఉండటం గమనార్హం. ఫలితంగా మురికి నీటిలో నానిన పరిస్థితుల్లో ప్రజలు కొనుగోళ్లు చేయాల్సి రావడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం అధికంగా ఉంది. కాలరా,టైఫాయిడ్,డెంగ్యూ వంటి జల వ్యాధుల ప్రమాదం రాకముందే అప్రమత్తమవాల్సిన అవసరం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక నివాసితుడు ఒద్ది స్వామి మాట్లాడుతూ…“ఇది రామాయంపేటలో సాంప్రదాయ మార్గాలకు విరుద్ధమైన పరిస్థితి. మోరిల నుంచి రోడ్లపైకి నీరు రావడం అంటే డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విఫలమైనట్టు స్పష్టం అవుతోంది. ప్రజలు ఆ మార్గంలో నడవలేక,సిగ్గుపడే స్థితికి వచ్చారు” అని అన్నారు.ఇకపోతే,డ్రైనేజీ సమస్యతో పాటు రోడ్ల వెడల్పు కూడా ఒక ప్రధాన సమస్యగా మారింది. మున్సిపల్ నిబంధనల ప్రకారం ప్రధాన రహదారుల వెడల్పును పెంచడం, డ్రైనేజీ లైన్లను పునఃసంఘటన చేయడం ద్వారా ఈ సమస్యకు స్థిర పరిష్కారం దొరుకుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు రామాయంపేట మున్సిపాలిటీ అధికారులను తక్షణమే స్పందించి మోరిల పునరుద్ధరణ,రోడ్ల విస్తరణ పనులకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని వర్షాకాలం ముగించేలోగా శుభ్రమైన పరిసరాలను కల్పించాలన్నదే స్థానికుల ఆశ.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు ఘన సన్మానం



**మంచిర్యాల,ఆగస్టు07(సూర్య రేఖ)** బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మనోజ్ ను మంచిర్యాల టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో బెల్లంపల్లి సబ్–కలెక్టర్ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన మనోజ్ ను టీఎన్జీవో జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ. టీఎన్జీవోలోని ప్రతి ఒక్క ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం,ప్రజల దృష్టిలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు.తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి బాధ్యత ఉందని తెలియజే శారు.ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మంచిర్యాలయూనిట్ అధ్యక్షులునాగుల గోపాల్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్,సభ్యులు సరిత తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్లో ఘనంగా చేనేత దినోత్సవం





**రాజేంద్రనగర్,ఆగస్టు07(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భావనఋషి కాలనీలో శ్రీమార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనం ఆవరణలో జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని తెలంగాణ పద్మశాలి ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ ఎగురవేసారు. అలాగే పద్మశాలి జెండాను తెలంగాణ పద్మశాలి సహాయ కార్యదర్శి కాశీగారి యాదగిరి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... “చేనేత శ్రామికుల శ్రమ అనన్యసామాన్యమని వారి చేతి నైపుణ్యంతో తయారయ్యే వస్త్రాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కాదు సమాజం అంతటా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.యువత ఈ రంగంలో ఆసక్తి కనబరిచేలా చైతన్యం కల్పించాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సహాయ కార్యదర్శి దొంత రాజు ఉస్కెమూరి విజయ్ కుమార్,రంగారెడ్డి జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి సామల యాదయ్య యంజాల మహేష్ రాజ్,జిల్లా పద్మశాలి యువజన అధ్యక్షులు కొంపల్లి జగదీష్ ట్రస్ట్ ప్రతినిధులు బిర్రు రాధాకృష్ణ స్థానికులు ఏర్వ కుమారస్వామి నర్సింహా,దస బాలరాజ్,సంగ్గి శెట్టి లక్ష్మణ్,దసపతి బిక్షపతి,గంజి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి





సైబరాబాద్ పోలీసు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్ అధికారులు

**మణికొండ,ఆగస్టు07(సూర్యరేఖ)** విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సొసైటీ ఫర్ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) సభ్యులు నీతా వడ్డేరే,సైబరాబాద్ పోలీసు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్ అధికారులు వి.నవీన్ చారి,మల్లేశ్వర రావు,మస్తాన్ వలి,లు అన్నారు.గురువారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వీఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో స్థానిక పోలీస్ శివ నాగేశ్వర్ తదితర అధికారుల ఆధ్వర్యంలో గురువారం మణికొండ ప్రభుత్వ జిల్లా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నిరంజన్ తోడ్పాటుతో 1415 మంది పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పాఠశాల విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి వాటిని తూచా తప్పకుండా అమలు పరుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. తత్పర్యంతం ట్రాఫిక్ నిబంధనలను వీడియో ద్వారా విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలు వాహనాలను నడుపకూడదని ప్రమాదవశాత్తూ జరిగే ప్రమాదాలకు గురికావొద్దని తల్లి దండ్రులకు పుత్రశోక సంద్రంలో ముంచరాదని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగించకుండా జాగ్రత్తగా మసులుతూ నిర్లక్షం వలనజరిగే ప్రమాదాల గురించి వారికి తెలియజేసి మున్ముందు అన్ని రకాల జాగ్రత్తలు పాటిస్తూ అవసరాన్ని బట్టి రోడ్డు పై పెద్దలకు సహాయ సహకారాలు అందించాలని చెప్పారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ట్రస్టు ద్వారా బిస్కెట్ ప్యాకెట్లు అందించారు.ఈ కార్యక్రమంలో కోశాదికారీ దిలీప్ కక్కడ్,ట్రస్టు సభ్యురాలు సుమనళి పాఠశాల ఉపాధ్యాయులు రహూఫ్ శివరామ్ రజనీ స్వాతి అనూపమ కవీందర్ విజయ్,సత్యం తదితరులు పాల్గొన్నారు.



# రామాయంపేటలో కోటి రూపాయల సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

**రామాయంపేట,ఆగస్టు 07(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని 3,4, వార్డుల్లో రోడ్ల అభివృద్ధి పనులకు రూ.1కోటి వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను గురువారం ప్రారంభించారు.ఈ పనులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వార్డుల్లో రోడ్ల పరిస్థితి గత కొంతకాలంగా తీవ్రంగా దెబ్బతినిన నేపథ్యంలో ఈ అభివృద్ధి పనులు ప్రజల్లో హర్షాతిరేకాలు నింపాయి.ఈ సందర్భంగా చౌదరి సుప్రభాత రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే మా ప్రాధాన్యం. రోడ్డుపనుల ద్వారా ట్రాఫిక్ సౌకర్యం మెరుగవుతుంది.ఇది రామాయంపేట అభివృద్ధిలో మరో ముందడుగు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పదేళ్లలో లేని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోంది..

**లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు..**

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..**



**రామాయంపేట,ఆగస్టు07(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా రేషన్ కార్డు లబ్దిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పదేళ్లలో ప్రభుత్వం చేసిన పనులు ఎక్కడ కూడా కనిపించడం లేదని,ఇప్పటికీ కాంగ్రెస్ హయాంలో పల్లెల్లో గ్రామాల్లో చేసిన పాత పథకాలే పల్లెల్లో కనిపిస్తున్నాయన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసమే అనేక సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు.అందులోనే ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చేసిన పథకాలే దర్శనమిస్తున్నాయన్నారు.ఇప్పటికీ అప్పటి నుండి కట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పల్లె గ్రామాల్లో ఉన్నాయన్నారు.డబుల్ బెడ్ రూమ్ వాళ్ళ లబ్ధిదారులకు లభించిన దానికంటే ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఎంతో ప్రయోజనం ఉందన్నారు.రాష్ట్రం మొత్తంలో పేద ప్రజలకు సన్నబియ్యం ఎంతో ప్రతిష్టాత్మకం అయిందన్నారు.ఎంతో ప్రయాసంతో సన్న బియ్యం సరఫరా జరుగుతుందన్నారు.అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఎంతో లాభం ఉందన్నారు.రాష్ట్రంలో 10 సంవత్సరాల నుండి ఇవ్వని రేషన్ కార్డులను ప్రభుత్వం పంపించడం ద్వారా లక్షల కుటుంబాలకు ఆసరా ఇస్తుందన్నారు.పది సంవత్సరాల్లో జరగని అభివృద్ధి 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 9665 రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు.అదేవిధంగా రామాయంపేట మండలంలో 1090 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా అందులో 2123 పేర్ల నమోదు చేర్పులు మార్పులు చేసి వారికి అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నాగేష్,ఆర్డీఓ రమాదేవి మండల తహశీల్దార్ రజనీకుమారి,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఏసుగారి రమేష్ రెడ్డి,రామాయంపేట ఆర్ఐ గౌస్ మొయినోద్దీన్,రూరల్ ఆర్ఐ గోపి,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుకకు కటకట,,,,,

**కొత్త ఇంటి నిర్మాణ వస్తువుల పెరుగుదలతో ఎన్నో ఇబ్బందులు,,,**

**పునాదులకు ఇసుక దొరకక దస్తుతో నిర్మాణం,,,,**

**తూప్రాన్ మెదక్ ప్రాంతాల్లో ఇసుకడంపులు ఏర్పాటు చేయాలి,,,**

**ఆవేదనతో ఇందిరమ్మ లబ్ధిదారులు కోరుతున్నారు,,,,**





**రామాయంపేట,ఆగస్టు 07 (సూర్యరేఖ)** ఎంతో ప్రతిష్టంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రమంతటా ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు సొంత స్థలాలలో కట్టుకునే వారికి రూ.5 లక్షలు ఇవ్వడం జరుగుతుంది. గతంలో కూడా కాంగ్రెస్ సాయంలో రూ.5 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగింది.అప్పటికీ,ఇప్పటికీ ఇంటి నిర్మాణ సామాగ్రి విపరీతంగా పెరిగిపోవడం కనీసం ఒక రూము నిర్మాణానికి రూ.పది లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందని లబ్ధిదారులు అంటున్నారు.అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వపరంగా ఇళ్ల నిర్మాణానికి కనీసంగా పకృతిపరంగా లభించే ఇసుకతో పాటు కంకర మొదలైన వాటిపై సబ్సిడీ వస్తే ఏదో విధంగా ఇల్లు నిర్మాణం చేసుకుంటామని అంటున్నారు.రామాయంపేట మండల పరిధిలో మున్సిపాలిటీ ఏరియాలో లబ్ధిదారులకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయంటున్నారు.పట్టణ పరిధి అనేక అభివృద్ధి నిర్మాణాలు సొంతంగా పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్న తరుణంలో ఇంటి సామాగ్రికి పోటీతత్వం ఏర్పడడం అందువల్ల లబ్ధిదారులకు అనుకున్నంత నిధులు లేకపోవడం ఇబ్బందికరంగా ఏర్పడిందటున్నారు. కొందరు పునాదులను దస్తుతో నిర్మించుకొంటున్నారని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మండల పరిధిలో లబ్ధిదారులకు కొద్దిగా గొప్ప సౌకర్యం కలగడానికి ఇసుక డంపులను తూప్రాన్ మెదక్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని అధికారులు తెలపడం దానిపై రవాణాచార్జీలతో ఇసుక తెచ్చుకుంటామని తమ ఇళ్లకు సౌకర్యంగా ఉంటుందని వాళ్ళు అంటున్నారు.ఈ కార్యక్రమం లో తాసిల్దార్ పై అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు ఇసుక పంపినపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నగర శివారు రాజేంద్రనగర్ లో కుండపోత దంచికొట్టిన వాన




**రాజేంద్రనగర్,ఆగస్టు07(సూర్యరేఖ)** హైదరాబాద్ నగర వ్యాప్తంగా వానదంచి కొట్టింది.ఈ భారీ వర్షానికి నగర శివారు రాజేంద్రనగర్ సర్కిల్ తడిసిముద్దైంది.పలు బస్తీలు కాలనీలు రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. అయితే ప్రయాణికులకు వాహనదారులకు మాత్రం ఇబ్బందులు తెచ్చిపెట్టింది.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లన్నీ జలమయం కావడంతో..వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ పరిస్థితుల దృష్ట్యా ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగాయి.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్, ఉప్పరపల్లి,డైరీ ఫారం చౌరస్తా శివరాంపల్లి ఆరంఘర్ చౌరస్తా దుర్గానగర్ కాటేదాన్ భవానికాలనీ కెన్వార్తు అపార్ట్మెంట్ హసన్ నగర్ మైలార్ దేవులపల్లి, తదితర ప్రాంతాల్లో వాన ఈ నేపథ్యంలో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి తెలిపారు. రానున్న రెండు,మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాకుండా ఉండాలని విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని,వాహనాలు మీద వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని చెట్ల క్రింద వాహనాలను నిలుపరాదనీ తెలిపారు. కావున ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ క్రమంలో ఎమర్జెనీ బృందాలు అప్రమత్తం అయ్యాయి. సహాయక చర్యల్లో ఎస్డీఆర్ఎఫ్ హైడ్రా, జీహెచ్ఎంసీ బృందాలు నిమగ్నమయ్యాయి. ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు.విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే పనుల్లో విద్యుత్ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ




**సదా స్మరణీయుడు ఆచార్య జయశంకర్**
**ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,**
**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**



**మందమర్రి,ఆగస్టు07(సూర్యరేఖ)** సబ్బండ వర్గాల సమగ్ర అభివృద్ధి కోసమే తెలంగాణ స్వరాష్ట్రం అని తన ఉద్యమ భావజాలంతో తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచి,జన హృదయాల్లో నిలిచిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని ప్రముఖ కవి,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ భారాస రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,జిల్లా అధ్యక్షుడు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ లు అన్నారు.గురువారం మందమర్రి పాతబస్టాండ్ జయశంకర్ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు.అంతకు ముందు రామక్రిష్ణాపూర్ పట్టణంలోని విట్టల్ నగర్‌లోని జయశంకర్ విగ్రహానికి,అలాగే సూపర్ బజార్ ఏరియాలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల సమర్పించి,స్థానిక రామాలయం వద్ద గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనకై అసువులు బాసిన అమరులకు నివాళులర్పించిన అనంతరం మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన జయశంకర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు బైక్ ర్యాలీగా తరలివెళ్లారు.మందమర్రి పట్టణానికి చేరుకున్న ర్యాలీ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల సమర్పించిన అనంతరం ర్యాలీగా పాత బస్టాండ్ కు వచ్చిన అతిథులకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మహిళలు,ఒగ్గు కళాకారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా అలుపెరుగని పోరాటం సాగించి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ త్యాగం చిరస్మరణీయమని అన్నారు. రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా నీటి దొచుకునేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తుంటే ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి సహకరిస్తున్నాడని మండిపడ్డారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా భారాసను విమర్శిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని విమర్శించారు.చెన్నూరు నియోజకవర్గంలో తమ ప్రభుత్వం హయంలో మంజూరైన నిధులతోనే మంత్రి వివేక్ ప్రారంభోత్సవాలు చేస్తూ గొప్పలు చెప్పుకుంటున్నాడని ఆరోపించారు.రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేసిన సదాస్మరణీయుడు జయశంకర్ అని,భవిష్యత్ తరాలకు ఆయన ఆలోచనలు మార్గదర్శకం కావాలని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.బిఆర్ఎస్ అధికారంలో ఉన్న అదే ఉత్సాహం,ప్రతిపక్షంలో ఉన్న అదే ఉత్సాహం అని జై తెలంగాణ అంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎనర్జీ అని,కాంగ్రెస్ రేవంత్ రెడ్డికి మాత్రం జై తెలంగాణ అంటే ఎలర్జీ అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న జన సందోహాన్ని ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్,పట్టణ అధ్యక్షుడు జె రవిందర్ నాయకులు తిరుపతి రెడ్డి,బత్తుల శ్రీనివాస్ నలువల సమ్మయ్య,మద్ది శంకర్ సంపత్ ఈశ్వర్ వెంకటేష్ బట్టు రాజ్ కుమార్ టీబీజీకేఎస్ నాయకులు సోషల్ మీడియా నాయకులు మహిళా నాయకురాళ్ళు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐపీఓ యోచనలో ఇండోసోల్




షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌కు చెందిన అనుబంధ సంస్థ ఇండోసోల్ సోలార్ ప్రయివేటు లిమిటెడ్ వచ్చే ఆర్థిక సంవత్సరం 2026-27లో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు వచ్చే యోచనలో ఉన్నట్టు వెల్లడించింది. ఆంధ్రప్రదే శ్‌లో కొనసాగుతున్న 1 గిగావాట్ ఉత్పత్తి లైన్ ప్రారంభమైన తర్వాత పబ్లిక్ ఇష్యూకు వెళ్లనున్నట్లు ప్రకటించింది. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ సీఎండీ ఎన్ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) స్కీమ్ కింద ఇండోసోల్ సోలార్ గుర్తింపు పొందిందని తెలిపారు. రెండు విడతలలో మొత్తం రూ.5,175 కోట్ల ప్రోత్సాహకాలను అందుకున్నట్టు వెల్లడించారు. ఇండోసోల్, క్వార్ట్జ్ నుండి సోలార్ పివి మాడ్యూల్స్ వరకు పూర్తి సమగ్ర గిగా స్కేల్ సోలార్ పివి తయారీ సౌకర్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారా భారతదేశ సోలార్ రంగంలో ప్రముఖ కంపెనీగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ సమగ్ర తయారీ విధానం సోలార్ ప్యానెల్ ఉత్పత్తి ప్రక్రియలోని అన్ని దశలను కవర్ చేస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఇది తమ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు దేశీయ సోలార్ ఉత్పత్తి సామర్థ్యాన్ని బలోపేతం చేయనుందని తెలిపింది.

## మీరు సుంకాలు పెంచుకోండి, మేము ప్రత్యామ్నాయం చూసుకుంటాం



భారత దిగుమతులపై డొనాల్డ్ ట్రంప్ బుధవారం విధించిన అదనపు 25 శాతం సుంకంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ జాబితాలో ప్రముఖ పారిశ్రామికవేత్త హర్ష్ గోయెంకా కూడా చేరారు.అమెరికా ఆర్థిక బెదిరింపులకు దిగుతోందని, భారత ఇంధన నిర్ణయాలపై ఇలాంటి ధోరణికి లొంగేది లేదని ప్రకటించారు. రాయితీతో కూడిన రష్యా చమురును కొనుగోలు చేయడంపై భారత వైఖరికి మద్దతిస్తూ, వాషింగ్టన్ నిబంధనలుగా పరిగణిస్తున్న ప్రకటనను తిరస్కరించారు. ‘మీరు మా ఎగుమతులపై సుంకాలు విధించవచ్చు, కానీ మా సార్వభౌమత్వంపై కాదు. ఒత్తిళ్ల కంటే మా దేశ ఇంధన భద్రతను, ఆదేశాల కంటే రాయితీలను ఎంచుకుంటాం. మీరు సుంకాలు పెంచుకోండి, మేము సంకల్పంతో ముందుకెళ్తాం. మెరుగైన ప్రత్యామ్నాయాలను అన్వేషించి, స్వావలంబనను కనుగొంటామే కానీ ఎవరికీ తల వంచేది లేదని ‘ సోషల్ మీడియా ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. గోయెంకా పోస్ట్ భారత పరిశ్రమ, రాజకీయ వర్గాలలో పెరుగుతున్న సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తుంది. ఉక్రెయిన్ యుద్ధంతో ముడిపడి ఉన్న జాతీయ భద్రతా చర్యగా ట్రంప్ టారిఫ్ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, వాణిజ్య చర్చలు విఫలమైన తర్వాత భారత్‌పై ఒత్తిడి చేసే ప్రయత్నంగా విమర్శకులు దీనిని భావిస్తున్నారు.

## స్టార్ ఓపెనర్ విఫలం.. భారత జట్టుకు తప్పని ఓటమి



ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ -‘ఎ’ మహిళా జట్టుకు తొలి ప్రయత్నంలోనే చేదు అనుభవం ఎదురైంది. మొదటి టీ20 మ్యాచ్‌లో రాధా యాదవ్ సేన ఆసీస్-‘ఎ’ మహిళా జట్టు చేతిలో ఓటమిపాలైంది. ఆఖరి వరకు పోరాడినా ఆతిథ్య జట్టుపై పైచేయి సాధించలేకపోయింది. కాగా ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ ప్రారంభానికి ముందు భారత యువ క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా ఆసీస్‌తో మూడు టీ20లతో పాటు మూడు వన్డేలు, ఓ అనధికారిక టెస్టు మ్యాచ్ ఆడనుంది. ఇందులో భాగంగా గురువారం టీ20 సిరీస్ ఆరంభమైంది.

**అనికా హాఫ్ సెంచరీ**

మకాయ్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 137 పరుగులు సాధించింది. ఓపెనర్లలో ఆస్ట్రేలియా రెగ్యులర్ జట్టు కెప్టెన్ అలిసా హేలీ (18 బంతుల్లో 27) ఫరవాలేదనిపించగా.. తహీలా విల్సన్ (23 బంతుల్లో 17) మాత్రం విఫలమైంది. ఈ క్రమంలో వన్‌డౌన్ బ్యాటర్ అనికా లియరాడ్ అద్భుత ఇన్నింగ్స్‌తో అలరించింది. 44 బంతులు ఎదుర్కొని ఏడు ఫోర్ల సాయంతో 50 పరుగులు చేసి ఆఖరి వరకు అజేయంగా నిలిచింది. మిగతా వాళ్లలో కోర్ట్నీ (11), కెప్టెన్ నికోల్ ఫాల్టమ్ (11) మాత్రం డబుల్ డిజిట్ స్కోరు చేయగలిగారు.

**స్టార్ ఓపెనర్ షఫాలీ వర్మ విఫలం**

భారత బౌలర్లలో సైమా ఠాకూర్, సీజవన్ సజన చెరో వికెట్ తీయగా.. ప్రేమా రావత్ మూడు వికెట్లతో సత్తా చాటింది. ఇక 138 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఆరంభంలోనే షాక్ తగిలింది. స్టార్ ఓపెనర్ షఫాలీ వర్మ (3) దారుణంగా విఫలమైంది. వన్‌డౌన్లో వచ్చిన ధారా గుజ్జర్ (7), ఆ తర్వాతి స్థానంలో బ్యాటింగ్ చేసిన దినేశ్ వ్రింద (5) కూడా నిరాశపరిచారు.

**రాఘవి బిస్త్ మెరుపులు వృథా**

ఇలాంటి క్లిష్ట దశలో మరో ఓపెనర్ ఉమా ఛెత్రి (31 బంతుల్లో 31) మెరుగ్గా ఆడగా.. రాఘవి బిస్త్ (20 బంతుల్లో 33) ఆఖర్లో మెరుపులు మెరిపించింది. ఈమెకు తోడుగా కెప్టెన్ రాధా యాదవ్ (22 బంతుల్లో 26) రాణించింది. కానీ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 124 పరుగులే చేసిన భారత జట్టు.. విజయానికి 13 పరుగుల దూరంలో నిలిచిపోయింది. దీంతో ఆసీస్ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఇరుజట్ల మధ్య శనివారం (ఆగష్టు 9) రెండో టీ20కి షెడ్యూల్ ఖరారైంది.

# చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గదు

**నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం**

**చేనేత కార్మికులకు హెల్త్ క్యాంపులు**

**కార్మికులందరికీ హెల్త్ కార్డులు బీమా**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ :** చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గేది కాదని, నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నేత కార్మికులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చేనేత కార్మికులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేయిస్తామని అన్నారు. ప్రతి కార్మికునికి ఆరోగ్య కార్డు అందించి సంవత్సరంలో నాలుగు సార్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల రూపాయల ఉచిత వైద్య సహాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో చేనేత మహిళా కార్మికులు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభించే బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి మాత్రలు తీసుకోవాలని అన్నారు. నేత కార్మికులు కోరిన రుణాలు, గురుకులాల్లో వారి పిల్లలకు సీట్లు కేటాయింపు వంటి అంశాలను ప్రభుత్వానికి విన్నవి స్తామని అన్నారు. నేత కార్మికుల్లో అర్హులు ఉంటే కచ్చితంగా ఇందిరమ్మ మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా నుండి చేనేత పురస్కారాలు అందుకున్న పలువురు నేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. చేనేత కార్మిక సంఘాలకు రుణాల మంజూరు చెక్కులు అందజేశారు. కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను కలెక్టర్ సందర్శించి నేత వస్త్రాలను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన సాంప్రదాయ చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు విద్యాసాగర్, పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు వాసాల రమేష్, వివిధ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పద్మశాలి సంఘం నాయకులు, నేత కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి :** చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేనేత కార్మిక సంఘాల నాయకులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇది గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికి మూలస్తంభంగా నిలుస్తోందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. స్వాతంత్ర్య సముపార్జనలో చేనేత రంగం ఒక సాధనంగా నిలిచిందని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చినట్లు పేర్కొన్నారు. 1905వ సంవత్సరం ఆగస్టు 7న స్వదేశీ వస్తువుల బహిష్కరణపై జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాలు బహిష్కరించడంతో పాటు దేశీయ ఉత్పత్తుల వినియోగానికి పిలుపునిచ్చారని, అలా విదేశీ వస్తు బహిష్కరణల కీలకరోజైన ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో మగ్గాలపై బట్టలు నేసే కార్మికులు చాలామంది ఉన్నారని, మహదేవ్ పూర్ మండలంలో దసలి పట్టుతో నేసే బట్టలు విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు వర్కు షెడ్ ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞాపనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. చేనేత రంగంలో విశిష్ట కృషి చేసిన చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పద్మశాలి సంగం అధ్యక్షులుభీమనాధుని సత్యనారాయణ, చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి రిజర్వేషన్లు అమలు చేయాలి

**బీఎస్పీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలి**

**బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్**



**మంథని :** బీసీ ప్రజలను మోసం చేసేందుకే అన్ని పార్టీలు రాజకీయ డ్రామాలు చేసున్నాయని, బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి జనాభా లెక్కల ప్రకారం బిసి రిజర్వేషన్ అమలు చేసి రాజ్యాంగం 9వ షెడ్యుల్ లో పొందుపరచాలని బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య లుడిమాండ్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం గురువారం మంథనిలో బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం నాయకులు కృషి చేయాలని మండల, సెక్టార్, బూత్ కమిటీ లు నిర్మాణం చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ గెలిపించుటకు నాయకులు ,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎన్నికలకు ముందు బిజెపి,కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విపలమైతున్న విషయాన్ని బహుజన సమాజానికి తెలియజేయాలని అన్నారు. ఓట్లు కోసం బహుజన సమాజాన్ని మోసం చేయుటకు అగ్రకుల పార్టీలు పోటీ పడుతున్న కుట్రలను ప్రజలకు తెలుపలన్నారు. ఈసమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పూరెల్ల రాజేష్, నియోజకవర్గ కార్యదర్శి మంతెన చందు, రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ జింక ఉదయ్, బీఎస్పీ కమాన్ పూర్ సెక్టర్ అధ్యక్షులు రామ్ షాన్, సీనియర్ నాయకులు ఇరుగురాల సదానందం లు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టోత్తర శతఘటభిషేక మహోత్సవం

## ముగియనున్న శ్రీ ఆది వరహ జయంతి ఉత్సవాలు.

**కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం స్వామివారి అష్టోత్తర శత ఘటాభిషేక మహోత్సవ ము 108 కలశములతో స్వామివారికి అభిషేకం వేద పండితుల మంచోత్సవాల మధ్య నిర్వహించారు. ఉదయం స్వామి వారి వద్ద సుప్రభాతం నిత్య తిరువారాధన సేవా కాలం నిర్వహించారు అనంతరం నిత్యాభిషేకం గోపూజ కార్యక్రమం కొనసాగించారు. అలాగే చివరి రోజు పూర్ణాహుతి తీర్థ ప్రసాద గోష్టిని నిర్వహించడం జరిగింది. కాగా చివరి రోజు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొందరు భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల సౌకర్యం కమాన్ పూర్ మరియు గోదావరిఖని టూ టౌన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు సింగరేణి సంస్థ సెక్యూరిటీ వారు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ఆలయ ఈవో కాంతరెడ్డి జాగ్రత్తలు తీసుకున్నారు. వేద పండితులు కలకుంట్ల వరప్రసాద్ రామానుజాచార్యులు ఆధ్వర్యంలో కలశ పూజలను నిర్వహించారు. కాగా ఈ వేడుకలకు గాను గోదావరిఖని ఏ సిపి మడత రమేష్, సింగరేణి సంస్థ ఆర్.జి.3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, తోపాటు తెలంగాణ ప్రాంతం నుండి భక్తులు



భారీ సంఖ్యలో హాజరయ్యారు. గురువారంతో గత మూడు రోజులుగా కొనసాగుతున్న స్వామి వారి జయంతి ఉత్సవాలు ముగిస్తాయి.

## తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం

## మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ

**కోరుట్ల :** తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం లాంటివి అని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ముందస్తు రాఖీ పౌర్ణమి పండుగ పర్వదిన వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత చాటిచెబుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు చురుగ్గా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, సమాజంలో ప్రేమానురాగాలతో ఎదుగుతారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు కలిగే లాభాలు, తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల కలిగే నష్టాలు కూడా వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారము ఇవ్వడం వల్ల పిల్లలకు జరిగి లాభాలను మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ వివరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు ఒక బాండింగ్ పెరుగుతుంది అని తెలిపారు. పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ ఐక్యూ ఎక్కువగా తల్లిపాల ముందే లభిస్తాయి పుట్టిన వెంటనే ముర్రిపాలు తప్పకుండా ఇవ్వాలని క్లుప్తంగా వివరించారు. ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల గణేశ నవదుర్గ మండలి

## కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కోరుట్ల :** జిల్లాలోని కోరుట్ల గణేశ నవదుర్గ మండలి ఎన్నికల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ లు తెలిపారు. అధ్యక్షులుగా కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కటుకం గణేష్ మాట్లాడుతూ తనను రెండవసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిర్మాణాత్మక పనులను చేపట్టి సభ్యుల అభిమానాన్ని పొందుతానని ఆయన అన్నారు. సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను

## సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల :** మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను సృష్టించి వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రెస్ నోట్ ని జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు నాయకులు ర్యాలీ నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎ. జీవన్ రెడ్డి ఆగస్టు 5న విడుదల చేసిన ఒక ప్రెస్ నోట్ సంబంధించిన వార్త ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హన్స్ ఇండియా న్యూస్ వెబ్ పేజీలో ప్రచురితం కాగా, కొంతమంది దురుద్దేశ పూర్వకంగా వార్తకు సంబంధం లేని వ్యక్తి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఫోటోను జత చేసి, దురుద్దేశపూర్వకంగా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఐ కి వివరించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరువుకు భంగం కలిగేలా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## పసుపు పంట సాగు పై రైతులకు శిక్షణ తరగతులు

**కోరుట్ల :** కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉద్యానశాఖ జగిత్యాల జిల్లా సహకారంతో మల్లాపూర్ మండలం లోని కొత్త దామరాజ్ పల్లి గ్రామం రైతు వేదికలో పసుపు పంట సాగు పద్ధతిలో అధునాతన పద్ధతులను సూచన, సలహాలను రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పసుపు బోర్డ్ చైర్మన్ పల్లా గంగారెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ పసుపు సాగు చేసే పద్ధతిలో యాంత్రికరణ పెంచాలని, పసుపును కొత్త పద్ధతుల ద్వారా వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చని వాటి మీద రైతులు దృష్టి సారించాలన్నారు. రైతు సహకార సంఘం ఏర్పాటు చేసుకొని అందులో సభ్యులుగా మారి సంఘటితంగా అధునాతన పద్ధతులను అనుసరించుకుంటూ పసుపు సాగును రైతులకు మరింత లాభదాయకంగా చేసుకోవాలని సూచించారు. ఆనంతరం ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్ హజరై మాట్లాడుతూ, ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు సబ్సిడీ అందుబాటులో ఉందని పసుపులో యాంత్రికరణను ప్రోత్సహించడానికి రైతులు ముందుకు రావాలని ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం సైంటిస్ట్ బి. మహేందర్ హాజరై మాట్లాడుతూ రైతు పసుపు పంటలో చీడపీడల నివారణ కొరకు సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కే శ్రీనివాస్, ఏఈఓ వైష్ణవి, ఏవో లావణ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి జూడో పోటీలలో

## పారమిత విద్యార్థి ప్రతిభ

**కరీంనగర్ :** ఈ నెల 5 నుండి 7 వ తేదీ వరకు తెలంగాణ జూడో అసోసియేషన్ ఆద్వర్యంలో వరంగల్ జిల్లా లో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి జూడో కాడేట్ (జూనియర్స్) ఛాంపియన్ షిప్ పోటీలలో స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి టి.రణవీర్ రాజ్ అండర్-90 కేజీ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రణవీర్ రాజ్ ను పాఠశాల చైర్మన్ డా॥ ఈ ప్రసాదరావు పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ టి.యస్.వి.రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్త రబీంద్రపాత్రో, వ్యాయామ ఉపాధ్యాయుడు గోలి సుధాకర్ పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘోర ప్రమాదం

## బైకును ఢీకొన్న కారు..

**ఇద్దరికీ తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం..**


**జమ్మికుంట :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంట రోడ్డు స్మశాన వాటిక దగ్గర గురువారం మధ్యాహ్నం అతివేగంగా వచ్చిన కారు బైకును ఢీకొంది ఈ ప్రమాదంలో బైక్ పై వెళుతున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఒక బాలుడి పరిస్థితి విషమంగా ఉంది, వివరాల్లోకి వెళితే జమ్మికుంట లోని ఒక ప్రైవేటు పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న కన్నాపూర్ గ్రామానికి చెందిన ఆదిత్య అనే బాలుడి తండ్రి ఆరోగ్యం బాగాలేక కరీంనగర్ ఆస్పత్రిలో చేర్పించగా తల్లి కూడా తండ్రి వద్ద ఆసుపత్రిలో ఉండి బాలుడిని తమ వద్దకు తీసుకురావడానికి కన్నాపూర్ గ్రామానికి చెందిన ఎండి సల్మాన్ తండ్రి పేరు రఫీ అనే వ్యక్తికి చెప్పి తన బాలుడిని తమ వద్దకు తీసుకురావాలని తెలుపగా వారు ఉపాధ్యాయుల ఔటింగ్ పర్మిషన్ తీసుకొని బాలుడిని తన బైక్ పై ఎక్కించుకొని వెళ్తున్న సల్మాన్ తో పాటు తన మిత్రుడు గండికోట,శ్రీకాంత్, లతోపాటు ఆదిత్య ను కూడా తీసుకొని వెళ్లే క్రమంలో ఆబాది జమ్మికుంట రోడ్డులో గల స్మశాన వాటిక ముందు ఎదురుగా వస్తున్న కారు అధిక వేగంతో రాంగ్ రూటులో వచ్చి ఒక్కసారిగా బైకును ఢీకొనగా బైక్ పై వెళుతున్న ముగ్గురికి తీవ్ర గాయాలతో పాటు కాళ్లు విరిగాయి మూడవ తరగతి చదువుతున్న ఆదిత్య అనే బాలునికి తలకు రక్త గాయమై కాలు విరిగి ప్రైవేట్ పార్ట్ లో దెబ్బ తగిలి రక్తస్రావం జరుగుతుంది.

# చిల్ మూడ్‌లో రష్మిక..

## విరుపులతో కుర్రాళ్లను ఆగం చేస్తున్న బ్యూటీ!



వరస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో మంచి ఫేమ్ సంపాదించుకుంటున్న చిన్నది రష్మిక. ఈ అమ్మడు గురించి ఎంత చెప్పినా తక్కువే. వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉండే ఈ ముద్దుగుమ్మ ఏ కాస్త సమయం దొరికినా చాలు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ, తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ సింపుల్ లుక్ లో ఒళ్లు విరస్తూ దిగిన ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు అందాలు చూస్తే ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అందాల ముద్దుగుమ్మ రష్మిక మందన గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఛలో సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ చిన్నది, ఈ మూవీలో తన నటనతో మంచి ఫేమ్ సంపాదించుకుని, తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. ముఖ్యంగా ఛలో సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని, గీతా గోవిందం సినిమాతో మంచి యూత్‌లో క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడును అవకాశాలు వరించాయి. వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్‌గా మారిపోయింది. ఇక ఈ మధ్య రిలీజైన సికిందర్ ఫ్లాప్ అయినప్పటికీ ఈ అమ్మడు క్రేజ్ మాత్రం ఏ మాత్రం దగ్గలేదు. ప్రస్తుతం ఈ చిన్నది రష్మిక ది గర్ల్‌ఫ్రెండ్, రెయిన్బోది సినిమాల్లో నటిస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తన క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ..కుర్రకారు మనసు దోచేస్తుంది. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ తాజాగా తన సోషల్ మీడియా అకౌంట్‌లో బ్లాక్ అండ వైట్ డ్రెస్‌లో ఉన్న పలు ఫొటోలు షేర్ చేసింది. అందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# మేఘం వర్షించదా..
# ‘అర్జున్ చక్రవర్తి’ నుంచి లవ్ సాంగ్ రిలీజ్

విజయ రామరాజు ప్రధాన పాత్ర పోషించిన చిత్రం ‘అర్జున్ చక్రవర్తి’ విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాను శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటీవలే రిలీజైన్ టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో 16 మిలియన్ల వ్యూస్ తెచ్చుకుంది. యూట్యూబ్ లో 1.5 మిలియన్ల వ్యూస్ దాటింది. తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ ‘మేఘం వర్షించదా’ రిలీజ్ చేశారు. విఘ్నేష్ బాస్కరన్ కంపోజ్ చేసిన ఈ పాటకు విక్రాంత్ రుద్ర రాసిన లిరిక్స్ మనసుని హత్తుకునేలా వుంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్ , సుజిత్ శ్రీధర్ పాడారు. ఇక ఈ సినిమాలో హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. అర్జున్ చక్రవర్తి ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# బ్లాక్ డ్రెస్సులో దివ్యభారతి అందాలు అదరహో..



# 2028కి కూడా పుష్ప3 రావడం కష్టమే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, లెక్కల మాస్టారు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం పుష్ప. తొలి పార్ట్ 2021లో రిలీజైంది. ఏ మాత్రం అంచనాలు లేకుండా రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులోని పాటలు, డైలాగులు, యాక్షన్ సీక్వెన్స్ లు పాన్ వరల్డ్ రేంజ్ లో ఫేమస్ కావడంతో పుష్ప2 చిత్రానికి క్రేజ్ పెరిగింది. ఇక ఈ మూవీ గత ఏడాది విడుదలై ఇండియన్ సినిమా బాక్సాఫీస్ రికార్డులు కొల్లగొట్టింది. ఏకంగా రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇక పుష్ప 2 సినిమా ఎండింగ్ లో పుష్ప 3 కూడా ఉంటుందని చిన్న హింట్ ఇచ్చారు మేకర్స్. 2028లో పుష్ప 3 సినిమాను విడుదల చేస్తామని రాబిన్ హుడ్ ప్రమోషన్లలో భాగంగా మైత్రి మూవీస్ నిర్మాత రవిశంకర్ చెప్పుకొచ్చారు. అయితే బన్నీ, సుకుమార్ బిజీ షెడ్యూల్ చూస్తే పుష్ప 3 చిత్రం 2028కి రావడం డౌటే అనిపిస్తుంది. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పూర్తి కావాలంటే ఎలా లేదన్నా రెండేళ్లు పైన పడుతుంది. అట్లీ సినిమా పూర్తయ్యాక బన్నీ.. త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేయనున్నాడు. ఈ చిత్రం చేస్తే పుష్ప 3 అనుకున్న టైమ్‌కి రావడం కష్టం. అట్లీ సినిమానే దాదాపు 2027 దాకా చేసేలా కనిపిస్తుంది. ఇక త్రివిక్రమ్ చిత్రం ఎంత లేదన్న ఏడాదిన్నర సమయం తీసుకుంటుంది. మరి పుష్ప 3 ఎప్పుడు సెట్స్ మీదకు వెళుతుంది, ఎప్పుడు పూర్తై థియేటర్స్‌లోకి వస్తుంది. చూస్తుంటే 2028 లో పుష్ప 3 సాధ్యం కాదు సరికదా అసలు అప్పటికి సెట్స్ మీదకు వెళ్లడం గొప్పే అంటున్నారు. అయితే పుష్ప2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో పుష్ప 3 కోసం అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పుష్ప రాజ్ మేనియాని మరోసారి తెర మీద చూసేందుకు ఫ్యాన్స్ ఉవ్విళ్లూరుతున్నారు. కాని బన్నీ కమిటైన సినిమాలని బట్టి చూస్తుంటే 2028లో పుష్ప3 రావడం కష్టమే అని తెలుస్తుంది. ఇక సుకుమార్ పుష్ప2 తర్వాత ఏ ప్రాజెక్ట్ స్టార్ట్ చేయలేదు. రామ్ చరణ్‌తో తన తదుపరి మూవీ చేయనున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం చరణ్.. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది చేస్తున్నాడు. ఇది పూర్తయ్యాక సుకుమార్– రామ్ చరణ్ కాంబో ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,